Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 12

సోమవారం, 7 ఏప్రిల్, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## రామ్‌లల్లాకు సూర్యతిలకం

అయోధ్యలో పులకించిపోయిన భక్తజనం

శ్రీరామనవమి పర్వదినాన బాలరాముడి నుదుటిపై

సూర్యకిరణాలు పడేలా ప్రత్యేక ఏర్పాటు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6: శ్రీరామనవమిని పురస్కరించుకుని అయోధ్యలోని బాలరాముడి విగ్రహంపై ప్రత్యేక సూర్య తిలకం కనువిందు చేసింది. ఈ దృశ్యం చూసి భక్తజనం పరవశంతో పులకించిపోయారు. ఆరు నిమిషాలపాటు ఈ తిలకం దర్శనం ఇచ్చింది. ప్రతి శ్రీరామనవమి రోజు బాలరాముడి విగ్రహం నుదుటిపై సూర్యకిరణాలు పడేలా ప్రత్యే క ఏర్పాట్లుచేశారు. అధునాతన సాంకేతికత 'గేర్ టీత్ మెకానిజం' ద్వారా ఈ ఏర్పాట్లు చేశారు. 2024 శ్రీరామనవమి కి ఆలయం ప్రారంభోత్సవం కాగా.. ఇది రెండో శ్రీరామనవమి. ఇలా ప్రతి శ్రీరామననవమికి సూర్యకిరణాలు రాముడి విగ్రహం మీద ప్రసరించేలా ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్, సీబీఆ ర్‌ఐ శాస్త్రవేత్తలు రూపొందించారు.





# లోక కల్యాణం.. సీతారాముల పరిణయం

- భద్రాచలంలో కనుల పండువగా శ్రీరామనవమి వేడుకలు
- రామనామ స్మరణతో మారుమోగిన భద్రగిరి
- పట్టువస్త్రాలు సమర్పించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- నేడు రాములోరి మహా పట్టాభిషేకం
- ముఖ్యఅతిథిగా విచ్చేయనున్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

**భద్రాచలం, ఏప్రిల్ 6:** అది గౌత మీ తీరం.. దక్షిణ అయోధ్యాపురి భద్రగిరిలోని సీతారామచంద్రస్వామి ఆలయ ప్రాంగణంలోని మిథిలా మండపం.. సీతారాముల కల్యాణా న్ని కనులారా వీక్షించేందుకు వేలాది మంది భక్తులు నిరీక్షిస్తున్నారు. ముహూర్తం దగ్గర పడుతుండగా వేదపండితులు, ఆలయ సిబ్బంది పెండ్లి కొడుకుగా రామయ్య, పెండ్లి కుమార్తెగా సీతమ్మ మూలవరులను అలంకరించి పెండ్లి మండపంలోకి తీసుకొచ్చారు. కల్యాణం ఇక ఎప్పుడెప్పుడా.. అని అందరూ ఎదురుచూ స్తుండగా అభిజిత్ లగ్నం రానే వచ్చి ంది. సరిగ్గా మధ్యాహ్నం 12 గంట లకు వేదపండితులు జగదభిరాముడు, సీతమ్మ శిరస్సులపై జీలకర్ర బెల్లం పెట్టారు. వేద మంత్రఘోష, కరతాళ ధ్వనులు మిన్నంటుతుండగా సీతమ్మకు మాంగళ్యధారణ జరిగింది. వేడుకను కనులారా వీక్షించి భక్తులు పులకించారు. ఇలా ఆదివారం సీతారాముల కల్యా ణం కనుల పండువగా సాగింది. రాష్ట్ర ప్రభు త్వం తరఫున సీఎం రేవంత్‌రెడ్డి దంపతులు పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. అర్చకులు తెల్లవారుజామున 2 గంటలకు ఆలయాన్ని తెరిచారు. స్వామివారికి సుప్రభాత సేవ నిర్వహించారు. తిరు ఆరాధనతో పాటు మూలవరులకు అభిషే కం నిర్వహించారు. ఉదయం 8 గంటలకు ధ్రువమూర్తుల కళ్యాణం - మిగతా 2వ పేజీలో

### నిర్ణీత సమయంకన్నా 50 నిమిషాలు ఆలస్యం

సీఎం రేవంత్‌రెడ్డి షెడ్యూల్ సమయానికన్నా 50 నిమిషాలు ఆలస్యంగా మిథిలా స్టేడియానికి చేరుకున్నారు. ఉదయం 11.40 గంటలకు రావాల్సిన సీఎం మధ్యాహ్నం 12.01 గంటలకు రాగలిగారు. 12.40 గంటలకు వేడుక పూర్తి కాగా, వెనువెంటనే అక్కడి నుంచి బయల్దేరారు.




## పాంబన్ జాతీయం

దేశంలో తొలి వర్టికల్ లిఫ్ట్ రైల్వే సముద్ర వంతెన

కార్యక్రమానికి గైర్హాజరయిన సీఎం స్టాలిన్

**రామేశ్వరం, ఏప్రిల్ 6:** రామేశ్వరానికి మరిన్ని వసతులు కల్పించే పాంబన్ వంతెనను ఆదివారం ప్రధాని నరేంద్ర మోదీ జాతికి అంకితం చేశారు. ఈ వంతెన దేశం లో తొలి వర్టికల్ లిఫ్ట్ రైల్వే సముద్ర వంతె న కావడం విశేషం. తమిళనాడులోని రామనాథపురం జిల్లాలో నిర్మించిన ఈ ప్రాజెక్టుకు రూ. 550 కోట్ల ఖర్చు అయింది. ఈ వంతెన రామేశ్వరాన్ని భారత ప్రధా న భూభాగంతో కలపనుంది. రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ - మిగతా 2వ పేజీలో



## రియల్ ఎస్టేట్ దళారిలా ప్రభుత్వం

కంచ గచ్చిబౌలి భూములు రక్షణకు చేతులు కలపండి

విద్యార్థులకు, పర్యావరణ వేత్తలకు కేటీఆర్ పిలుపు

**హైదరాబాద్, ఏప్రిల్ 6:** కాంగ్రెస్ సర్కార్ ఆర్థిక లాభం కోసం పర్యావరణంపై దాడి చేస్తోందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపిం చారు. రాష్ట్ర ప్రభుత్వం రియ ల్ ఎస్టేట్ దళారిలా మారి, ఎకోపార్క్ అంటూ భూములు కాజేందుకు కుట్రలు పన్నుతోందని ధ్వజమె త్తారు. కంచ గచ్చిబౌలి, హెచ్‌సీయూ భూము లను కాపాడుకు నేందుకు కలసిరావాలని విద్యా ర్థులు, పర్యా వరణ వేత్తలకు ఆదివారం బహిరంగ లేఖ రాశారు. ఎన్నో రకాల వృక్ష, జంతుజాలం ఉన్న ప్రాంతాన్ని కాపా డేందుకు దేశంలోని అన్ని రంగాల ప్రముఖులు కలసి వచ్చారని చెప్పారు. నాలుగు వందల ఎకరాల భూమిని కాపాడుకునేందుకు పూర్తిస్థాయి పోరాటం చేయాలని కేటీఆర్ అన్నారు. మా పార్టీ తరఫున 400 ఎకరాల పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని ప్రకటిం చిన విషయాన్ని కేటీఆర్ తెలియజేశారు. ప్రకృతికి విఘాతం కలగ కుండా, యూనివర్సిటీకి ప్రమాదం రాకుండా బిఆర్ఎస్ పార్టీ విద్యార్థులకు అండగా ఉంటుందని కేటీఆర్ భరోసా ఇచ్చారు. ప్రభుత్వం సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల స్ఫూర్తిని, విద్యార్థుల ఆందోళన ను దృష్టిలో ఉంచుకొని, పర్యావరణం కోసం 400 ఎకరాలను వేలం వేసే ప్రయత్నాన్ని పూర్తిగా విరమించుకుంటున్నట్లు వెంటనే ప్రకటించాలని కేటీఆర్ డిమాండ్ చేశాం. - మిగతా 2వ పేజీలో



## సీఎంకు సన్నబువ్వ

రేషన్ లబ్దిదారుడి ఇంట్లో రేవంత్‌రెడ్డి భోజనం

ఆతిథ్యమిచ్చిన కుటుంబానికి కృతజ్ఞతలు

**బూర్గంపహాడ్, ఏప్రిల్ 6:** భద్రాద్రి జిల్లా భద్రాచలం పట్టణంలోని సీతారామ చంద్రస్వామి ఆలయ సన్నిధిలో ఆది వారం జరిగిన సీతారాముల కల్యాణ మహో త్సవానికి హాజరైన సీఎం రేవంత్‌రెడ్డి.. అనంతరం బూర్గంపహాడ్ మండ లం తాళ్లగొమ్మూరులోని ఎస్టీ సామాజికవర్గానికి చెందిన రేషన్ లబ్ధిదారుడు బూరం శ్రీనివాస్ ఆతిథ్యం స్వీకరించారు. శ్రీనివాస్ కుటుంబసభ్యులు వండిన సన్నబియ్యం అన్నంతో పాటు పాయసం, పులిహోర, సేంద్రియ ఎరువులతో పండించిన తోటకూర, పప్పు, గోంగూర పచ్చడి, బెల్లం పాన కం, వడపప్పును డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి - 2వ పేజీలో



# లోక కల్యాణం.. సీతారాముల పరిణయం

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించారు. కల్యాణ ముగిసిన తర్వాత కల్యా ణ మూర్తులకు అలంకరణ చేసి మిథిలా మండపానికి ఊరేగింపుగా తీసుకొచ్చారు. మిథిలా మైదానంలో కిక్కిరిసిన భక్తజనం సందోహం మ ధ్య ఉదయం 10.30 గంటలకు వేదమంత్రోచ్ఛరణల నడుమ కల్యాణ ఘట్టం నిర్వహిం చారు. మొదట మేళతాళాలు, భక్తుల జయజయద్వానాల మద్య కల్యాణమూర్తులను ఊరేగింపుగా కల్యాణ వేదిక వద్దకు తీసుకొచ్చారు. అనంతరం స్వామివారికి ప్రభుత్వం తరపున సీఎం రేవంత్‌రెడ్డి దంపతులు పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పిం చారు. 12 దర్భాలతో ప్రత్యేకంగా అల్లిన తాడును సీతమ్మవారి నడుముకు అలంకరించారు. యోక్త్రధారణ చేయడం ద్వారా గర్భస్త దోషాలు తొలుగుతాయని చెపుతారు. సీతారాములకు రక్తబంధనం కట్టి, స్వామి గృహస్త ధర్మం కోసం యజ్ఞోపవితరణ చేసి కన్యావరుణ నిర్వహించి తాంబూలాది సత్కారాలు అందిచారు. శ్రీరాముడికి సీత మ్మ తగిన వదువని పెద్దలు నిర్ణయించి ఇరువంశాల గోత్రాలు పఠించారు. స్వామివారి పాదప్రక్షాళన చేసి మహాదానాలు సమర్పించారు. భక్త రామదాసు సమర్పించిన పచ్చల హారం సహాపలు ఆభరణాలను స్వామి, అమ్మవారికి అలంకరించారు. లోకమంతా వేయికళ్లతో ఎదురుచూసిన సీతమ్మవారి మెడలో శ్రీరామచంద్రుడు మాంగళ్యధారణ చేశారు. లక్షలాది సంఖ్యలో తరలివచ్చిన భక్తుల రామనామస్మరణ మధ్య ఆ జగదభిరాముడు జానకమ్మను మనువాడాడు. ఈ వేడుకలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, సీఎస్ శాంతి కుమా రి, ఎంపీలు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, పోరిక బలరాంనాయక్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యేలు, దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామ య్యర్, కమిషనర్ శ్రీధర్ పాల్గొన్నారు. శ్రీరామనవమి సందర్భంగా కల్యాణ కాంతులతో కళకళలాడిన పురుషోత్తముడికి సోమవారం పుష్కర సామ్రాజ్య పట్టాభిషేక మహోత్సవం జరగనుంది. ఈ ఉత్సవానికి గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ హాజరుకానున్నారు.

# న్యాయమైన నీటివాటా వదులుకోం

## ట్రిబ్యునల్ ఎదుట వాదించే న్యాయవాదులకు సంపూర్ణ సహకారం

## అధికారులతో సమీక్షలో మంత్రి ఉత్తమ్



**హైదరాబాద్, ఏప్రిల్ 6:** తెలంగాణ నీటిప్రయోజనాలే తమకు అన్నింటికన్నా మిన్న అని..రాష్ట్రానికి న్యాయ బద్ధంగా రావాల్సిన నదీజలాలను వదులుకునేందుకు తాము సిద్ధంగా లేమని భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం అంతర్‌రాష్ట్ర జల వివాదాలను పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారిం చిందని వెల్లడించారు. కృష్ణా జలాశయాలలో తెలంగాణకు జరుగుతున్న అన్యా యంపై కృష్ణా ట్రిబ్యునల్ 2 ఎదుట రాష్ట్రం తరపున వాదనలు వినిపిస్తున్న న్యాయవాదుల బృందానికి రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తుందని ప్రకటించారు. ఆదివారం జలసౌధలో నీటిపారు దల శాఖాధికారులతో పాటు న్యాయవాదుల ప్రతినిధుల బృందంతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇంతకు ముం దు కృష్ణా ట్రి బ్యునల్ 2 ఎ దుట జరిగిన వాదనలను పూర్తిగా సమీక్షించడంతోపా టు ఏప్రిల్ 15, 16 తేదీల్లో ట్రి బ్యునల్ ముందు లెవనెత్తాల్సిన అంశాలపై సమగ్రంగా చర్చించి ముందస్తు వ్యూహాన్ని రూపొందించుకున్నారు. 2014లో రాష్ట్ర పునర్విభజన అనం తరం కృష్ణా జలాశయాలలో ఏపీ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి, న్యాయబద్ధంగా తెలంగాణకు రావాల్సిన నీటి కేటాయింపులు వంటి అంశాలను వెల్లడించారు. న్యాయబద్ధంగా రావాల్సిన నీటి కేటాయింపులపై బలమైన వాదనలు వినిపించాలని మంత్రి మార్గదర్శనం చేశారు. తెలంగాణకు జరుగుతున్న నీటి దోపిడీని అరికట్టేందుకు తమ ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించిందని తెలిపారు. రాష్ట్రానికి సంబంధించినంత వరకు వివిధ న్యాయస్థానాలలో పెండింగ్‌లో ఉన్న కేసులు, అప్పీల్స్ ప్రస్తుత స్థితిని ఎప్పటికప్పుడు తనకు సమాచారం అందించాలని అధికారులను ఆదేశించారు.

# పదేళ్ల వృద్ధిని ఏడాదిలో దెబ్బతీశారు

## 'ఎక్స్'లో మాజీమంత్రి హరీశ్‌రావు



**హైదరాబాద్, ఏప్రిల్ 6:** బీఆర్ఎస్ హయాంలో సాధిం చిన ప్రగతిని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన దారుణంగా దెబ్బతీశారని మాజీమంత్రి హరీశ్‌రావు విమర్శించారు. కోవిడ్ కాలం మినహాయిస్తే బీఆర్ఎస్ పదేళ్ల కాలంలో తెలంగాణ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ల శాఖలో వార్షిక వృద్ధిరేటు 25.62 శాతం సాధించామన్నారు. రేవంత్‌రెడ్డి వచ్చిన తర్వాత 2024 ఆర్థిక సంవత్సరంలో 1.93శాతం తగ్గిందని ఆరోపించారు. రాష్ట్రాభివృద్ధితో పాటు హైదరాబాద్ ప్రతిష్టను దెబ్బతీశారని ఆదివారం హరీశ్‌రావు 'ఎక్స్' వేదికగా మండిపడ్డారు. హైడ్రా, మూసీ రివర్ ఫ్రంట్, ఫార్మాసిటీ రద్దు, మెట్రోలైన్ ప్రణాళికల్లో అనవసర మార్పులతో ప్రజలను ఇబ్బందులకు గురిచేయడమే కాక రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందన్నారు. ఒకప్పుడు వేగంగా ఎదిగిన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ తొందరపాటు నిర్ణయాలతో ఇప్పుడు వెనకబాటుకు గురైందని ఆవేదన వ్యక్తం చేశారు.

# సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శిగా బేబీ

## మదురైలో పార్టీ 24వ మహాసభల్లో ఎన్నుకున్న సభ్యులు

## బేబీ స్వస్థలం కేరళలోని ప్రాక్కుళం



**చెన్నై, ఏప్రిల్ 6:** సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎంఏ బేబీ ఎన్నికయ్యారు. తమిళనాడులోని మ దురైలో ఆదివారం నిర్వహించిన పా ర్టీ 24వ జాతీయ మహాసభల్లో 85 మంది సభ్యులతో కూడిన కమిటీ ఆయన్ను ఎన్నుకున్నది. గతేడాది సీతారాం ఏచూరి మృతిచెందిన త ర్వాత జాతీయ ప్రధాన కార్యదర్శి ప దవి ఖాళీగా ఉంటున్నది. దీంతో అప్పటినుంచి ప్రకాశ్ కారత్ పార్టీ తాత్కాలిక సమన్వయకర్తగా బాధ్యత లు నిర్వర్తిస్తూ వస్తున్నారు. పార్టీ జా తీయ చీఫ్ పదవి రేసులో అశోక్ ధ వలే, మహమ్మద్ సలీం, బీవీ రాఘవులు, బృందా కారత్ వంటి పేర్లు ప్రముఖంగా వినిపించాయి. కానీ.. చివరకు ఆ పదవి బేబీని వరించింది.

**బేబీ నేపథ్యం ఇదీ..:** బేబీ 1954లో కేరళలోని ప్రాక్కుళంలో అలెగ్జాండర్, లిల్లీ దంపతుల కు జన్మించారు. బేబీ చిన్నతనంలోనే వామపక్ష ఉద్యమాల పట్ల ఆకర్షితుడయ్యారు. సీపీఎం అనుబంధ విదా ర్థి సంఘమైన ఎస్ఎఫ్ఐలో సభ్యుడిగా చేరారు. తర్వాత పార్టీ యువ జన సంఘం డీవైఎఫ్ఐలో కీలక నేత గా ఎదిగారు. ఈ క్రమంలో బేబీకి బెట్టీ లూయిస్‌తో వివాహమైంది. వీరికి ఒక కుమారుడు అశోక్ బెట్టీ నెల్సన్. బేబీ 1986 –98 వరకు రా జ్యసభ సభ్యుడిగా, 2006– 16 వర కు ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించారు. 2011లో రాష్ట్ర విద్యాశాఖ మంత్రిగా సేవలందించారు. 2016 నుంచి పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడిగా కొనసాగుతున్నారు.

# రబ్బర్ స్టాంప్ సీఎం రేవంత్‌రెడ్డి

## మంత్రివర్గ విస్తరణ ఏఐసీసీదే తుది నిర్ణయమని పీసీసీ చెప్పడం సిగ్గుచేటు: కేంద్ర మంత్రి బండి సంజయ్



**కరీంనగర్, ఏప్రిల్ 6:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రబ్బర్ స్టాంప్ లా మారారని కేంద్ర హోంశాఖ సహాయ మం త్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బండి సంజయ్ తొలుత తన నివాసంలో, ఆ తరువాత కరీంనగర్ లోని జిల్లా పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో కలిసి పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ సచివాలయం నుండి ఏఐసీసీ ఇంఛార్జీ మీనాక్షి నటరాజన్ మంత్రుల కమిటీతో రివ్యూ చేయడమేందని ప్రశ్నించారు. మంత్రివర్గ విస్తరణ విషయంలో ఏఐసీసీ అధిష్టానానిదే తుది నిర్ణయమని పీసీసీ అధ్యక్షులు చెప్పడం సిగ్గు చేటన్నారు. "రాష్ట్ర మంత్రివర్గంలో ఎవరుండాలి? ఎవరు వద్దు? ఎవరికి చోటు కల్పించాలనేది ముఖ్యమంత్రి విచక్షణాధికారమని, కానీ ఏఐసీసీ నిర్ణయం తీసుకుంటుందని ప్రకటించ డమేమిటని, సచివాలయంలో కాంగ్రెస్ నేత రివ్యూ చేయడమేమిటని ప్రశ్నించారు. తెలంగాణలో పాలన భ్రష్టు పట్టిందనడానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలని మండిపడ్డారు. 45 ఏళ్లుగా బీజేపీ అనేక ఒడిదొడుకులు, అవమానాలను అధిగమించిన పార్టీ బీజేపీ అని, వేలాది మంది కార్యకర్తల బలిదానాలు, లక్షలాది మంది పోరాటాలతో అధికారంలోకి వచ్చిన పార్టీ బీజేపీ అని అన్నారు. జాతీయ భావజాలం, సిద్ధాంత బలమే బీజేపీ ఈ స్థాయికి చేరిందన్నారు. 2019లోనే బీజేపీ 18 కోట్ల సభ్యత్వంతో ప్రపంచంలోనే నెంబర్ వన్ పార్టీగా అవతరించిందనీ, 16 రాష్ట్రాల్లో సొంతంగా, 6 రాష్ట్రాల్లో కూటమి ద్వారా ప్రభుత్వాలను కొనసాగిస్తునామన్నారు. వాజ్ పేయి ఆధ్వర్యంలో ప్రోక్రాన్ అణుపరీక్షలతో దేశ సత్తా చాటామని, స్వర్ణ చతుర్భుజీ పేరుతో జాతీయ రహదారులను విస్తరించిన ఘనత బీజేపీదేనని, చిట్టచివరి వ్యక్తులకు సంక్షేమ ఫలాలు అందించాలన్న దీన్ దయాళ్ ఆశయాలను కొనసాగిస్తున్నామన్నారు. మోదీ పాలనలో భారత్ ఆర్థిక ప్రగతి లో అద్భుత ఫలితాలను కనబరుస్తోందని, అభివృద్ధి, సంక్షేమంలో దేశం దూసుకుపోతోందన్నారు. కేంద్ర సంక్షేమ పథకాలను పూర్తిగా తెలంగాణలో అమలు చేయడం లేదని, అన్ని రాష్ట్రాలను సమాన దృక్పథంతో చూస్తూ అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వం మోదీదేనని అన్నారు. రేషన్ షాపుల వద్ద ప్రజలకు ఇచ్చేది మోదీ బియ్యమేనని, కిలో కు రూ.37 లు ఖర్చు చేస్తున్న ప్రభుత్వం మోదీదేనని, సన్న బియ్యం పేరుతో రాష్ట్ర ప్రభుత్వం భరించేది రూ.10 లే. అట్లాంటప్పు డు రేషన్ షాపుల వద్ద ప్రధాని ఫోటో ఎందు కు పెట్టకూడదు?. రూ.10లకు కిలో సన్నబియ్యం ఎక్కడైనా వస్తాయా?. ఆ విష యాన్ని తెలుసుకుని మంత్రులు, కాంగ్రెస్ నేతలు మాట్లాడితే మంచిదని హితవు పలికారు. తెలంగాణలో కాంగ్రెస్ పాలన భ్రష్టు పట్టిందను, 6 గ్యారంటీలకు దిక్కులేకుండా పోయిందన్నారు. ముఖ్యమంత్రి రబ్బర్ స్టాంప్ లా మారారు. జన్ పథ్, గాంధీభవన్ ద్వారా పాలనను కొనసాగిస్తున్నారని అన్నారు. తెలంగాణను దోచుకుని ఢిల్లీ పెద్దలకు కప్పం కడుతున్నారనీ, పాలనపై సీఎంకు పట్టులేకుండా పోయిందన్నారు. హెచ్ సీయూ భూముల వ్యవహారమే ఇందుకు కారణమని, కాంగ్రెస్ అవినీతి పాలనను అంతం చేయాల్సిన సమయం ఆస న్నమైందన్నారు. హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటై మజ్లిస్ ను గెలిపించాలనుకుంటున్నయని, హైదరాబాద్ ను మజ్లిస్ కు అప్పగించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటీపడుతున్నాయని అన్నారు. దేశ ద్రోహ పార్టీ మజ్లిస్... దేశభక్తి పార్టీ బీజేపీ అని, హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో దేశద్రోహ పార్టీకి, దేశభక్తి పార్టీకి మధ్య జరుగుతున్న ఎన్నికలని, ఎవరి పక్షాన నిలబడి ఓటేస్తారో... హైదరాబాద్ కార్పొరేటర్లు, ఓటర్లు ఆలోచించాలని కోరారు. బీజేపీని ఓడించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎన్నడో కుమ్మక్కైనాయని, చెన్నయ్ లో డీలిమిటేషన్ మీటింగ్ కు రెండు పార్టీలు కలిసే హాజరయ్యాయని, వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ఓటేశాయని అన్నా రు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, మాజీ అధ్యక్షులు బాస సత్యనారాయణ, మాజీ మేయర్ సునీల్ రావు, పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు తదితరులు పాల్గొన్నారు.



# అధికారంలోకి వస్తాం

## తెలంగాణలో వచ్చే ప్రభుత్వం మనదే..

## టీ అమ్మే వ్యక్తిని మూడుసార్లు ప్రధానిని చేసింది బీజేపే

## బీజేపీ ఆవిర్భావ దినోత్సవంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 6:** తెలంగాణలో వచ్చేసారి అధికా రంలోకి వచ్చేది బీజేపీయే అని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్క రించి మాట్లాడారు. బీజేపీ ఆవిర్భవించిన రోజుల్లో పార్టీని చాలామంది అవహేళనగా చూశారని, ఈ పార్టీ అధికారం లోకి వస్తుందా..? అని అవమానంగా మాట్లా డారని, అలాంటి స్థితి నుంచి పార్టీ నేడు భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చే స్థాయికి చేరుకుందని కొనియాడారు. రాష్ట్రంలో అనేక మంది పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ భావజాలం కోసం నక్సలైట్లకు వ్యతిరేకం గా పోరాటం చేసి బలిదానమయ్యారని గుర్తుచేసుకున్నారు. జాతీయ భావజాలం, పార్టీ కోసం ప్రాణత్యాగం చేసిన వారందరికీ నివాళులర్పిస్తు న్నామని తెలిపారు. దేశం లో నెహ్రూ కుటుంబానికి మాత్రమే దేశాన్ని పరిపాలించే అర్హత ఉందని కొన్ని పార్టీలు ప్రచారం చేసుకున్నాయని, కానీ టీ అమ్ముకునే సాధారణ వ్యక్తిని దేశా నికి 3సార్లు ప్రధాని చేసిన ఘనత దక్కిందని పేర్కొన్నారు.

### తెలంగాణలో అధికారంలోకి వస్తాం..

ఆర్టికల్ 370 రద్దు, అయోధ్యలో రామమందిర నిర్మాణం, ట్రిపుల్ తలాక్ రద్దు, సైన్స్ అండ్ టెక్నాలజీ, ఆర్థిక సంస్కరణలు, విదేశీ దౌత్యనీతి.. ఇలా అనేక రకాలుగా ప్ర ధాని మోదీ నేతృత్వంలో దేశం అభివృద్ధిపథంలో సాగుతోందని కిషన్‌రెడ్డి పేర్కొ న్నారు. తెలంగాణలో తప్పకుండా బీజేపీ అధికారంలోకి వస్తుందని భరోసా వ్యక్తం చేశారు. ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలు, హామీల వైఫల్యాలపై నిరంతర పోరాటాలు చేయాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ మజ్లి స్ పార్టీని గెలిపించేందుకు బీఆర్ఎస్, కాంగ్రెస్ పోటీపడి రాజకీయ కుట్రలు చేస్తున్నా యన్నారు. ఈ నెల 14 వరకు బీజేపీ ఆవిర్భావ దినోత్స వాలు, 14 నుంచి 22 వరకు డాక్టర్ బాబాసాహెబ్ అంబే ద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# పాంబన్ జాతీయం

(మొదటి పేజీ తరువాయి)

(ఆర్‌వీఎన్ఎల్) నాలుగేళ్లలో ఈ ప్రాజెక్టును పూర్తి చేసింది. సము ద్రంలో ఏర్పాటు చేసిన ఈ వంతెన మీద నుంచి రైళ్లు వెళ్లేలా ఏర్పాటు చేశారు. ఇక సముద్రంలో నడిచే భారీ ఓడలకు కూడా ఎటువంటి ఇబ్బందులు ఏర్పడకుండా లిఫ్ట్ సిస్టం ఏర్పాటు చేశారు. ఇటువంటి సాంకేతికతో మన దేశంలో నిర్మించిన తొలి వంతెన ఇదే. ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీతో పాటు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ హాజరయ్యారు. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ మాత్రం హాజరుకాలేదు. శ్రీలంక పర్యటన ముగించుకుని వచ్చిన మోదీ ఆదివారం పాంబన్ బ్రిడ్జిని జాతికి అంకితం చేశారు. రామనవమి సందర్భంగా అయోధ్యలో సూర్యతిలకం ప్రదర్శితమవుతున్న వేళ.. రామసేతును దర్శించడం దైవ నిర్ణయంగా ఆయన అభివర్ణించారు. రామేశ్వరం మధ్య ఓ ప్రత్యేక రైలును కూడా ప్రధాని ప్రారంభించారు. వంతెన కింద నుంచి ప్రయా ణించిన కోస్ట్ గార్డ్ నౌకకు కూడా మోదీ పచ్చజెండా ఊపారు. తమిళనాడులో రూ. 8,300 కోట్ల విలువైన నేషనల్ ప్రాజె క్టులకు మోదీ శంకుస్థాపన చేశారు. రామేశ్వర ఆలయాన్ని సందర్శించి జ్యోతిర్లిం గాల వద్ద పూజలు కూడా నిర్వహించారు. రామేశ్వరంలో పాంబన్ బ్రిడ్జి ప్రారంభోత్సవం తర్వాత అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాని మోదీ ప్రసంగించారు. ఈ సందర్భంగా తమిళనాడును పాలిస్తున్న డీఎంకేపై విమర్శలు గుప్పించారు. కొందరు నేతలు సంతకాలను కూడా తమిళంలో చేయడం లేదు. కనీసం సంతకాలైనా తమిళంలో చేయాలని మోదీ నేతలకు విజ్ఞప్తి చేశారు.

**ఈ మూడు వంతెనలు అద్భుతం:** ఎన్డీఏ ప్రభుత్వం దేశంలో అద్భుతమైన మూడు వంతెనలను నిర్మించిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. 'ముంబైలో సముద్ర వంతెన, ఇక్కడ రైల్వే వర్టికల్ వంతెన, ప్రపంచంలోనే ఎత్తయిన వంతెనను చినాబ్ నదిపై నిర్మించాం' అని తెలిపారు.

**ఇంజినీర్‌గా తెలుగు కుర్రాడు:** పాంబన్ బ్రిడ్జి నిర్మాణంలో ఇంచార్జిగా విజయనగరం జిల్లాకు చెందిన తెలుగు కుర్రాడు పాల్గొన్నారు. 28 ఏండ్ల వెంకట చక్రధర్ ఈ మహత్తర నిర్మాణంలో పాలు పంచుకున్నారు. సీనియర్ సెక్షన్ ఇంజినీర్ హోదాలో పాల్గొన్న చక్రధర్ వంతెన పూర్తి చేయడం కోసం రేయింబవళ్లూ కృషి చేసినట్లు పేర్కొన్నారు. ఈ వంతెన సాంకేతికను స్పెయిన్ నుంచి తీసుకున్నా.. సామగ్రి మొత్తం మన దేశంలో తయారయినదే కావడం విశేషం.

### మోదీ వ్యాఖ్యలను ఖండించిన చిదంబరం

ప్రధాని మోదీ ఆదివారం నిర్వహించిన సభలో మాట్లా డుతూ.. '2004–14 మధ్య కంటే 2014–24 మధ్య తమిళనాడు అధికంగా నిధులు కేటాయించాం. రైల్వే ప్రాజెక్టులకు ఏడు రెట్లు నిధులు ఎక్కువ ఇచ్చాం' అని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలపై యూపీఏ హయాంలో ఆర్థిక శాఖ మంత్రిగా విధులు నిర్వర్తించిన చిదంబరం స్పందిం చారు. మోదీ వ్యాఖ్యలను ఖండిస్తూ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. 'ప్రధాని చెప్పింది తప్పుడు సమాచారం అని ఫస్ట్ ఇయర్ ఎకానమీ విద్యార్థి కూడా చెబుతాడు. గతంతో పోల్చు కుంటే ఇప్పుడు జీడీపీ పెరిగింది, బడ్జెట్ పెరిగింది.

# సీఎంకు సన్నబువ్వ

(మొదటి పేజీ తరువాయి)

శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావుతో కలిసి ఆరగించారు. అనంతరం సీఎం ఆతిథ్యం ఇచ్చిన కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు. తర్వాత సీఎం మాట్లాడుతూ.. పేదల కడుపు నింపేందుకే తమ ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీకి శ్రీకా రం చుట్టిందన్నారు. పథకం ద్వారా 80 శాతానికి పైగా బడుగు బలహీన, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ నిరుపేద ప్రజలు లబ్ధిపొందుతున్నారని అన్నారు. అనంతరం బూరం శ్రీనివాస్ తల్లి శంకరమ్మ తన భర్త జీసీసీ సేల్స్‌మెన్‌గా పనిచేసి.. 2015లో పదవీ విరమణ చేశాడని, తన కుమారుడు శ్రీనివాస్ ఎంఏ, బీఈడీ చదివి కూలి పనులు చేసుకుంటు న్నాడని విన్నవించింది. కుమార్తె మానసిక దివ్యాంగురాలని, తాను కంటిచూపు సమస్యతో అవస్థలు పడుతున్నానని సీఎంకు తెలిపింది. తమ కుటుంబ సమస్యలకు పరిష్కా రం చూపాలని కోరింది. సీఎం స్పందించి.. వారి సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ జితేశ్‌ను ఆదేశించారు. వారి వెంట ఎస్పీ రోహిత్ రాజ్‌తదితరులు ఉన్నారు.

# సీతారాముల ఆదర్శాలు పూజనీయం: కేసీఆర్



**హైదరాబాద్, ఏప్రిల్ 6:** శ్రీరామనవమి పర్వదినం సందర్భం గా ఆదివారం రాష్ట్ర ప్రజలకు మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. తండ్రిమాట జవదాటని పుత్రుడిగా, ఆదర్శవంతమైన రాజ్యపాలకుడిగా శ్రీరాముడు చేసిన త్యాగాలు, అనుసరించిన సంప్రదా య విలువలు ఎనలేనివని ఆయన కొనియాడారు. హిందూ ప్రజ ల ఇలవేల్పుగా సీతారామ దంపతుల ఆదర్శాలు పూజనీ యమని కేసీఆర్ అన్నారు. ఆదర్శ దంపతుల దీవెనలు తెలం గాణ ప్రజలపై కలకాలం ఉండాలన్నారు. మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావులు కూడా ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు.

# గురుకులంలో భట్టి ఆకస్మిక తనిఖీ

## విద్యార్థినులతో కలిసి భోజనం



**వైరా, ఏప్రిల్ 6:** ఖమ్మం జిల్లా వైరాలోని తెలంగాణ గురు కుల బాలికల పాఠశాల, జూనియర్ కళాశాలను ఆదివారం రాత్రి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. ముందుగా పాఠశాల ఆవరణలో విద్యార్థినులతో ప్రత్యేకంగా సమావేశమైన భట్టి విక్రమార్క అక్కడ వసతులు, ఇబ్బందుల గురించి అడిగి తెలుసుకున్నారు.

# శ్రీ రాముడు ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి..



**రాష్ట్ర ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు : నీలం మధు ముదిరాజ్..**

**పటాన్చెరు నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలలో జరిగిన శ్రీ సీతరాముల కళ్యాణ మహోత్సవాలలో పాల్గొన్న నీలం.**

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: శ్రీ సీత రాముళ్ళ ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఆదివారం శ్రీ రామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని పటాన్ చెరు పరిధిలోని ఇంద్రేశం గ్రామం పిఎన్ఆర్ టౌన్షిప్ కాలనీ, చిట్కుల్ గ్రామం వేణుగోపాలస్వామి ఆలయం, వడ్డెర కాలనీ, ఇస్నాపూర్ గ్రామంలో రామాలయం వద్ద మాజీ సర్పంచ్ గడ్డం శ్రీశైలం ఆధ్వర్యంలో, హనుమాన్ దేవాలయం వద్ద మాజీ ఉపసర్పంచ్ శోభకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో, క్యాసారం గ్రామంలో కాసా రాజు గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన సీతారాముల కళ్యాణోత్సవాలలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు., ఇస్నాపూర్ క్రాస్ రోడ్ లో తెలంగాణ రాష్ట్ర భవన మరియు ఇతర నిర్మాణ రంగాల యూనియన్ ఆధ్వర్యంలో పానకం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సంధర్భంగా నీలం మధు మాట్లాడుతూ ధర్మానికి, నీతికి,విలువలకు, సుపరిపాలనకు నిలువుటద్దం శ్రీ రాముడన్నారు. తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీ రాముడి లాగా సుపరిపాలన అందిస్తూ ప్రజా సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం దేశం అబ్బురపడేలా పాలన కొనసాగిస్తూ దశాబ్దాల సమస్యలను పరిష్కరిస్తున్నారని తెలిపారు. ఇందుకు బీసీ కులగణన చేపట్టడంతో పాటు బీసీ రిజర్వేషన్లు ఎస్సీ వర్గీకరణ కోసం అసెంబ్లీలో తీర్మానం చేయడమే నిదర్శనమన్నారు. ఆ జగదాబి రాముడి అనుగ్రహంతో ప్రజలంతా కష్టాలు తొలిగి, ఆయురారోగ్యాలతో, సిరి సంపదలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాలలో స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## బండలగూడ గ్రామంలో శ్రీరామనవమి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించిన మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: పఠాన్ చెరువు నియోజకవర్గం పరిధిలోని బండలగూడ గ్రామంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్ మరి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ ఆవరణలో శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణ మహోత్సవని అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మరియు గూడెం మధుసూదన్ రెడ్డి సహకారంతో శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవానికి మా కుటుంబ సభ్యులతో కలసి తలంబ్రాలు పట్టు వస్త్రాలు రామస్వామి అమ్మవార్లకు సమర్పించి కళ్యాణ మహోత్సవాన్ని భక్తుల సమక్షంలో అంగరంగ వైభవంగా నిర్వహించాము, నేను 2006 లో ఉపసర్పంచ్గా ఉన్నప్పటి నుండి ఇప్పటివరకు అంటే సుమారు 20 సంవత్సరాల నుండి సీతారాముల కళ్యాణోత్సవంలో శ్రీరామనవమి రోజున నిర్వహిస్తున్నాము కులాలకు అతీతంగా ఈ ప్రాంతంలో ఉన్న ప్రజలు అందరు విచ్చేసి స్వామివారిని దర్శించుకుంటారు , సుమారు 5000వేల మందికి అన్నప్రసాద వితరణ నిర్వహించాము, ఇక్కడికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకున్నాము. ఈ కార్యక్రమానికి ఇంత విజయంగా సాధించిన మా గ్రామ పెద్దలకు గ్రామ ప్రజలకు పేరుపేరునా ధన్యవాదములు అని, స్వామి వారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అని అన్నారు.

## సీతారాముల కల్యాణోత్సవాలకు హాజరైన ఉప్పల్ కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డి



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- శ్రీరామా నవమిని పురస్కరించుకొని ఆదివారం జరిగిన సీతారాముల కల్యాణోత్సవాలకు ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి హాజరయ్యారు. ఉప్పల్ డివిజన్ చిల్కానగర్ డివిజన్ లోని ఆలయాలు, కాలనీలలో వైభవంగా జరిగిన స్వామివారి కల్యాణోత్సవంలో రజితాపరమేశ్వర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఉప్పల్ డివిజన్‌లోని కురుమనగర్, న్యూ శాంతినగర్, న్యూ విజయపురి కాలనీ, లక్ష్మీనారాయణ కాలనీ, టీవీ కాలనీ, ఎన్జీఆర్ఐ అభయాంజనేయ స్వామి దేవాలయం, ధర్మపురి కాలనీలోని సాయి బాబా దేవాలయం, బీరప్పగడ్డలోని రామచంద్ర స్వామి దేవాలయం, గణేష్ నగర్, కణిగిరి వెంకటేశ్వర స్వామి దేవాలయం, శేషసాయి నగర్, ఉప్పల్ భరత్ నగర్‌లోని హనుమాన్ దేవాలయంలో జరిగిన సీతారామచంద్రస్వామి కల్యాణోత్సవాలకు రజితాపరమేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు. కాలనీ సంక్షేమ సంఘాలు, ఆలయ కమిటీ ప్రతినిధులతో కలిసి స్వామి వారికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సల్ల ప్రభాకర్ రెడ్డి ,సుంకు శేఖర్ రెడ్డి ,ప్రశాంత్ రెడ్డి ,పూజారి హనుమంత్ ,రాఘవేందర్ గుప్తా ,బజారు నవీన్ గౌడ్ ,ముత్యంగారి రామ్ ,లక్ష్మణ్ ,నక్క మల్లేష్ గౌడ్ ,రంగుల శేఖర్ ,నక్క వంశీ ,శివ ,పాల్గొన్నారు.



## ఆంధ్రప్రదేశ్ మంత్రి నాదెండ్ల మనోహర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన జనసేన నాయకుడు ప్రేమ్ కుమార్

కూకట్ పల్లిబీ ఏప్రిల్ 6(వాయిస్ టుడే): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహారం పౌరసరఫరాల మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ మరియు నియోజకవర్గ నాయకులు కొల్లా శంకర్, ఎన్. నాగేంద్ర, వేముల మహేష్, కలిగినీడి ప్రసాద్, పోలే బోయిన శ్రీనివాస్, మండల రమేష్, గడ్డం వీర, పాదం సూర్య, మోహన్ , పులగం సుబ్బు, పాండు తదితరులు .



## శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవములో పాల్గొన్న జనసేన నాయకుడు ప్రేమ్ కుమార్

కూకట్‌పల్లి, ఏప్రిల్ 6(వాయిస్ టుడే): కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలో శ్రీరామనవమి పండుగ సందర్భంగ కూకట్‌పల్లి నియోజకవర్గం లోని 5వ ఫేస్ మరియు వసంత నగర్ శివాలయంలో ఆదివారం జరిగిన శ్రీ సీతారాముల మహోత్సవంలో పాల్గొన్న కూకట్‌పల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్. పాల్గొని సీతారామ కళ్యాణాన్ని తిలకించారు.



## నేడు భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భవ దినోత్సవంలో జెండా ఆవిష్కరణ

### మూసాపేట్ కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్

కూకట్ పల్లి, ఏప్రిల్ 6(వాయిస్ టుడే): నగరంలోని స్నేహపూరి కాలనీ లో జెండా ఆవిష్కరణ చేసిన డివిజన్ అధ్యక్షులు ఎర్ర స్వామి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ చారి ఆద్వర్యంలో ముఖ్య అతిథిగా మూసాపేట్ కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ పాల్గొని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన తర్వాత జన సంఘం నుండి 1980 ఏప్రిల్ 6 తారీఖున భారతీయ జనతా పార్టీగా అవతరించిందని నాడు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ, పండిత్ దీందయల్ ఉపాధ్యాయ ఆశయాలతో పార్టీ నెలకొల్పబడిందని, వారి ఆశయ సాధన కోసం అటల్ బిహారీ వాజ్పేయి ఎల్కే అద్వాని వారి ఆ జన్మంతా జీవితాన్ని బ్రహ్మచారిగా ఉంటూ ఈ పార్టీ శ్రేయస్సు కోసం భారతదేశ భవిష్యత్తు కోసం పాటుపడ్డ విషయాన్ని గుర్తు చేశారు, నేడు ప్రపంచమంతా భారతదేశ వైపు చూస్తూ ఉందని ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా భారతదేశ మారుతున్న విషయాన్ని ప్రజలంతా గమనించాలన్నారు, ప్రపంచంలోనే అత్యంత ఎక్కువ మెంబర్షిప్ కలిగిన పెద్ద పార్టీ బిజెపి అని ఆ పార్టీలో కార్యకర్తలుగా పనిచేయడం గొప్ప విషయంగా మనమందరం భావించాలన్నారు, గత 11 సంవత్సరాలుగా కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉందని ఈ కాల వ్యవధిలో ప్రజలకు ఈ దేశానికి ఉపయోగపడే అనేక సంస్కరణలు తీసుకొచ్చిన విషయం ప్రజలందరికీ తెలియజేయాల్సిన బాధ్యత కార్యకర్తలుగా మనందరిపై ఉన్నది అన్నారు, గత పాలకులు గత ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ఈ దేశ ప్రయోజనాలకు దెబ్బ పడే విధంగా 370 ఆర్టికల్ కావచ్చు త్రిబుల్ తల కావచ్చు వర్క్ బోర్డ్ కావచ్చు ఇలాంటి అనేక చట్టాలను తొలగించి ఇప్పుడు మారుతున్న ప్రపంచంలో ఈ దేశ ప్రయోజనాలకు ఉపయోగపడే విధంగా కొత్త సంస్కరణలను రూపు దిద్దుతున్న విషయాన్ని ప్రజలకు తెలియజేయాలన్నారు, కేంద్ర ప్రభుత్వ పథకాలు అనేకం ఉన్నాయని ఇప్పుడే పుట్టిన బిడ్డ కానుండి 60 సంవత్సరాలు పైబడిన వృద్ధుల వరకు అనేక ప్రయోజకన కలిగిన పథకాలు ప్రవేశపెట్టాయని వాటన్నిటిని కూడా లబ్ధిదారులకు అందే విధంగా చూడాల్సిన బాధ్యత కార్యకర్తలపై మనందరిపై ఉన్నది అన్నారు. దేశమంతా కాషాయమయంగా మారుతుంది దేశ ప్రజలంతా భారతీయ జనతా పార్టీతోనే భారతదేశ భవిష్యత్తు బావుంటుందని విశ్వసించి అన్నిచోట్ల డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పాటుకు తోడ్పడుతున్నారన్నారు, ఇక మిగిలింది తెలంగాణ తమిళనాడు కేరళ పశ్చిమ బెంగాల్లో కూడా డబల్ లింజన్ సర్కార్ ఏర్పడే దిశగా ప్రజలందరి లోపల సృజనాత్మకత ఏర్పడుతుందని కాబట్టి కార్యకర్తలుగా మన మధైర్య పడద్దని తెలంగాణ రాష్ట్రంలో కూడా డబల్ ఇంజన్ సర్కార్ ఏర్పడబోతుందని కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ధీమా వ్యక్తం చేసిన విషయాన్ని వీరికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ప్రధాన కార్యదర్శి రవి గౌడ్, భూత్ అధ్యక్షులు శ్రీకాంత్, ప్రవీణ్, ఐలయ్య, మల్లేష్ గౌడ్, సతీష్ చారి, బసవరాజు, నర్సింలు, లింగ, హేమలత, ఐలయ్య, కృష్ణ యాదవ్, సతీష్ చారి, దశరధ్, దిలీప్, పవని, విజయ భవాని, లింగా, గిర్నీ రవి, ఈ సాయి, అనిల్, అవినాష్, శ్రీనివాస్ గౌడ్, నవీన్, అబ్బాస్,వెంకటేష్ యాదవ్, అరుణ, నమ్రత, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ ఆది శంకరాచార్ల వారి యొక్క అనుగ్రహం చేత

ప్రారంభమైనటువంటి ఒక హిందూ తక్త్ అనే అంతర్జాతీయ స్థాయిలో హిందువుల యొక్క ఐక్యత కోసం పనిచేస్తున్న ఏకైక సంస్థ ఈ హిందూ తక్త్ సంస్థ నుంచి దక్షిణ భారతదేశానికి కొటారి సంతోష్ శర్మ అధ్యక్షులుగా నియమితమై ఈరోజు రాములవారి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేసారు, ఇట్టి ప్రమాణ స్వీకారానికి హిందూ తక్త్ దేశ అధ్యక్షులు శ్రీ రవీందర్ మరియు సతీష్ ఈ కార్యక్రమానికి విచ్చేసి సంతోష్ శర్మ నియామక పత్రం అందజేశారు.



## శ్రీ రామ్ నవమి పండుగ సంబరాలు

జూబ్లీహిల్స్ 6 ఏప్రిల్ (వాయిస్ టుడే): శ్రీరామ్ నవమి సందర్భగా ఆదివారం రోజు రహ్మత్ నగర్ డివిజన్ లోని ఇందిరా నగర్ బస్తీ లో నిర్వహించిన శ్రీ సీత రాముల కళ్యాణం లో పాల్గొని అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్న హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు లంకల దీపక్ రెడ్డీ గారు, బంగారు ప్రశాంత్, కోలన్ సత్యనారాయణ, కుంబాల గంగరాజు,డివిజన్ పార్టీ అధ్యక్షులు తంగేళ్లపల్లి లక్ష్మణ్,రాందరి బాబు, శ్రీనివాస్ రెడ్డీ,వెంకన్న, మహేష్,నగేష్,రాకేష్,శివ తదితరులు పాల్గొన్నారు.



## ఇస్నాపూర్ గ్రామంలో శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొన్న కాట సుధా

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: శ్రీరామ నవమి సందర్భంగా పటాన్‌చెరు మండలంలోని ఇస్నాపూర్ గ్రామంలోని హనుమాన్ దేవాలయం మరియు రామాలయంలో శ్రీరామ నవమి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై, సీతా రాముల వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ %-% "శ్రీరాముని జీవితం ధర్మానికి, న్యాయానికి మార్గదర్శకంగా నిలుస్తుంది. రామ నవమి వంటి పవిత్ర పర్వదినాలు భక్తుల మనస్సులో భగవంతుడి విశ్వాసాన్ని మరింత బలపరుస్తాయి. సమాజంలో మానవతా విలువలు పెరిగేలా ఇటువంటి ఆధ్యాత్మిక ఉత్సవాలు దోహదపడతాయి" అని పేర్కొన్నారు. అనంతరం స్థానిక భక్తులతో కలిసి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## శ్రీ రామ నవమి ఉత్సవాల్లో యువనాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: శ్రీ రామ నవమి సందర్భంగా పటాన్‌చెరు పట్టణ పరిధిలోని శ్రీ రామ మందిరం, బండ్లగూడా, సింఫనీ, శ్రీ రంనగర్ కాలనీ, బీరంగుడా లోని సినర్జీ అపార్ట్మెంట్స్ ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించిన శ్రీ సీతారామచంద్ర స్వామి కల్యాణోత్సవాల్లో యువనాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్ పాల్గొని స్వామి వారి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా మాదిరి ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ "శ్రీ రామ నవమి పర్వదినం సందర్భంగా పటాన్‌చెరు నియోజకవర్గ ప్రజలందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు. ఈ పుణ్యదినం ప్రతి ఒక్కరికీ శాంతి, సౌఖ్యం, ఆనందం, ఆయురారోగ్యాలు ప్రసాదించాలనీ, ప్రతి ఇంటా సుఖసంతోషాలు వెల్లివిరియాలనీ శ్రీ సీతారాముల వారిని ప్రార్థిస్తున్నాను" అని తెలిపారు. ప్రతి ఏటా శ్రీ రామ నవమి సందర్భంగా పటాన్‌చెరు పరిధిలో నిర్వహించే కళ్యాణోత్సవాలు విశేషంగా ఆకట్టుకుంటున్నాయని, భక్తుల ఆస్తా, భక్తి పరిపూర్ణంగా కనిపించాయని ప్రిథ్వీరాజ్ పేర్కొన్నారు.

## హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

శేరిలింగపల్లి,ఏప్రిల్ 06(వాయిస్ టుడే): హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చందా నగర్ జాతీయ రహదారిపై చలివేంద్రం ను హెూప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ అదివారం ప్రారంభించారు. ప్రారంభోత్సవ అనంతరం పాదాచారులకు మజ్జిగను అందచేశారు. వేసవి కాలంలో పాదచారుల దాహార్తిని తీర్చేందుకు తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం గత 10 సంవత్సరాలుగా ఏర్పాటు చేస్తున్నట్లు కొండ విజయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్వాడీ సమాజ్ సభ్యులు సునీల్, రాజేశ్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.



వాయిస్ టుడే

హైదరాబాద్
సోమవారం, 7 ఏప్రిల్ 2025



## కూకట్ పల్లి డివిజన్లలో వైభవోపేతంగా సీతారామ కళ్యాణం

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గొట్టుముక్కల వెంకటేశ్వర రావు

కూకట్ పల్లిబీ ఏప్రిల్ 6(వాయిస్ టుడే) శ్రీ రామ నవమి సందర్భంగా కూకట్ పల్లి నియోజక వర్గం, కూకట్ పల్లి డివిజన్(121) లోని సంగీత్ నగర్, హనుమాన్ నగర్, ప్రగతినగర్, ఆస్బెస్టాస్ కాలనీ ,పాపిరెడ్డి నగర్, పాపారాయుడు నగర్ ల లోని మందిరాలలో నిర్వహించిన సీత రామచంద్ర స్వామి వారి కళ్యాణ మహెూత్సవ కార్యక్రమం లో పాల్గొని రాష్ట్ర ప్రజలందరికీ కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు.



## హరివర్ధన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి

కూకట్ పల్లిబీ ఏప్రిల్ 6(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే బి సంజీవరావు, ఓబీసీ చైర్మన్ తూము వినయ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యాదగిరి, ఏఎంసీ మెంబర్ రాజేందర్, రేష్మ,, బోయినపల్లి డివిజన్ ప్రెసిడెంట్ మహేష్ యాదవ్, రాష్ట్ర వడ్డెర సంఘం నాయకులు నరసింహ,చారి, నరసింహ, రాజు ముదిరాజ్, కొమ్ము బాబు, గిరి నాయుడు, శ్రీధర్ చారి, మామూలుద్దీన్, మరియు ముఖ్య నాయకులు పాల్గొని జిల్లా అధ్యక్షులు శుభాకాంక్షలు తెలిపారు.



## ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి.....

### గ్రేటర్ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా శోభన్ రెడ్డి...

సికింద్రాబాద్, ఏప్రిల్ 06 (వాయిస్ టుడే ప్రతినిధి): ధర్మానికి, నీతికి,విలువలకు, సుపరిపాలనకు నిలువుటద్దం శ్రీ రాముడు అని గ్రేటర్ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి అన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలలో జరిగిన శ్రీ సీతరాముల కళ్యాణ మహెూత్సవాలలో డిప్యూటీ మేయర్ దంపతులు శ్రీలత శోభన్ రెడ్డి , టీ టీ యు సీ రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీత రాముళ్ళ ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలన్నారు. తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాముడి లాగా సుపరిపాలన అందిస్తూ ప్రజా సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం దేశం అబ్బురపడేలా పాలన కొనసాగిస్తూ దశాబ్దాల సమస్యలను పరిష్కరిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ పరిధిలోని తార్నాక భజన సమాజం లాలాపేట , సిరిపురి కాలనీ, హనుమాన్ నగర, చిలకలగూడ లోని చింతబావి శ్రీ సీతారామ ఆంజనేయ సాయిబాబా శివాలయం లో జరిగిన సీతారాముల కళ్యాణోత్సవాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో స్థానిక ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రవీణ్ లాల్, రాజు, పోచయ్య , ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## కనుల పండుగగా సీతారాముల కళ్యాణోత్సవం

సికింద్రాబాద్, ఏప్రిల్ 06 (వాయిస్ టుడే ప్రతినిధి): శ్రీరామనవమిని పురస్కరించుకొని సీతారాముల కళ్యాణోత్సవం కనుల పండుగగా జరిగాయి. ఆదివారం శ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో ఆలయ చైర్మన్ బానూర్ కృష్ణమాచారి ఆధ్వర్యంలో కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోత్సవాల మధ్య జరిగిన సీతారాముల కళ్యాణాన్ని భక్తులు వీక్షించారు. ఈ కార్యక్రమానికి బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి హాజరై సీతారాముల కళ్యాణం లో పాల్గొని మాట్లాడారు. తండ్రి మాట జవదాటని అన్నదమ్ములకు ఆదర్శం తల్లికి ఇచ్చిన మాట ప్రకారం రాజ్యాన్ని వదిలి లోక కళ్యాణానికి శ్రీరామచంద్రుడు కృషి చేశారని అన్నారు. దేశ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని సీతారాముల కరుణ ప్రజలపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ చారి, బాలచారి, వెంకటేశం చారి, శ్రీనివాస్ చారి, ఉండవల్లి రాజేందర్ తో పాటు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

# సకల గుణాభిరాముడు, పితృవాక్య పరిపాలకుడు, శ్రీరామచంద్రుడు మనందరికీ ఆదర్శప్రాయుడు

### టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.



కూకట్ పల్లి: ఏప్రిల్ 6(వాయిస్ టుడే) శ్రీరామనవమి పురస్కరించుకుని కూకట్ పల్లి నియోజకవర్గంలోని పలు దేవాలయాలలో శ్రీ సీతారాముల కల్యాణ మహెూత్సవానికి ముఖ్య అతిధులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ కేంద్ర మంత్రివర్యులు సర్వే సత్యనారాయణ, సనత్ నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ కోట నీలిమ, టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం సీతారాముల కల్యాణాన్ని తిలకించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ భారతీయ కుటుంబ వ్యవస్థకు ప్రతిబింబంగా, పితృవాక్య పరిపాలకుడిగా, సత్యవాక్య పరిపాలితుడిగా, ఏకపత్నీవ్రతుడిగా, ఆదర్శ పాలకుడిగా శ్రీ రాముని జీవితం స్ఫూర్తిని పంచుతుంది. జీవితకాలంలో ఎదురయ్యే అనేక ఆటుపోట్లను తట్టుకుంటూ సుఖదుఃఖాల అనుభూతులను పొందుతూ ఒక ఆదర్శమయ జీవనాన్ని ఎలా కొనసాగించాలో శ్రీ రామకథ మనకు తెలియజేస్తుంది అని అన్నారు. యువతకు ఇదే ప్రేరణ, ఆదర్శం కావాలని ఆకాంక్షిస్తు, శ్రీరామ నవమి ప్రజలందరి జీవితాలలో ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలను నింపాలని, సకల జన లోక సంరక్షణమే శ్రీరామ నవమి పండుగ పరమార్థం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పుష్పా రెడ్డి, మేడ్చెల్ జిల్లా మహిళా అద్యక్షురాలు రాజానోళ్ళ లక్ష్మి, రాష్ట్ర మహిళా జనరల్ సెక్రటరీ రఫియా బేగం, ఏ బ్లాక్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, మాజీ కార్పొరేటర్ నరేంద్ర ఆచార్య, కాంటెస్టెడ్ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, అల్లాపూర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహ యాదవ్, ఏఎంసీ డైరెక్టర్ అరుణ్ గౌడ్, పవన్, శ్రీకాంత్ పటేల్, శివకుమార్ గౌడ్, ప్రసన్న కుమార్, శంకర్ నాయక్, గజానంద్ శేఖర్, మహేందర్, భరత్, రాము గౌడ్, ప్రవీణ్, రవి, సంధ్య, కౌసల్య, రేణుక, రేష్మ, కల్పన, కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు మరియు ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణ మహెూత్సవం

వరంగల్ ( వాయిస్ టుడే ) మార్చి 06: జై శ్రీరామ్ అంటూ రంగశాయిపేట రామనామ స్మరణలతో మార్మోగింది. నగరంలోని రంగశాయిపేట చారిత్రక రామాలయం లో ఆదివారం సీతారాముల కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది.ఆలయ పూజారి తిరుమల శ్రీధరాచార్యులు, వేద బ్రాహ్మణులు వెలిదె భార్గవ శర్మ, ప్రదీప్ శాస్త్రి, మంత్రోచ్చరణలతో అభిజిత్ లగ్న సుముహూర్తమున ఆలయ ఆవరణలోని కళ్యాణ మంటపంలో కళ్యాణం, తలంబ్రాలు కార్యక్రమాలు నిర్వహించారు. పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించిన శాలీవాహనులు కల్యాణోత్సవంలో భాగంగా సాంప్రదాయం ప్రకారం సీతారాములకు రంగశాయిపేట శాలీవాహన (కుమ్మరి) కులస్తులు పట్టు వస్త్రాలు, తలంబ్రాలు, పూలమాలను డోలువాయిద్యాల నడుమ ఆలయానికి తీసుకువచ్చారు. ఆవునూరి రవి, కుమారస్వామి, లక్ష్మీ, కందికొండ మోహన్, బిక్షపతి, ఆవునూరి కుమారస్వామి, కులస్తులు ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. నగర మేయర్ గుండు సుధారాణి, ప్రభాకర్రావు దంపతులు కళ్యాణ రామున్ని దర్శించుకొని ప్రజలందరికి సీతారాముల ఆశీస్సులు కలగాలని వేడుకున్నారు. ఈ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, కార్పొరేటర్లు గుండు చందపూర్ణచందర్, పోశాల పద్మస్వామి, పీఏసీఎస్ చైర్మన్ కేడల పద్మ జనార్దన్, ఆలయ ఫౌండర్ ట్రస్టీ పులిగిళ్ళ వెంకట రామనరసింహా, రామకృష్ణ శాస్త్రిలు, వద్దిరాజు శ్యామసుందర్రావు కుటుంబ సభ్యులు, వలుపదాను కృష్ణ, బిట్ల వింధ్యారాణి శ్రీనివాస్ జర్నలిస్ట్ సంఘం రాష్ట్ర నాయకులు రావుల నరేష్, టీఎన్జీఓస్ నగర అధ్యక్షులు శంకేశి రాజేష్ కరుణశ్రీ, టీ ఎస్ జేయు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవునూరి కుమారస్వామి, బొలుగొడ్డు అనిల్, కొడిపాక రమ, జమున, శ్రీరామభజనమండలి, మహిళా విభాగం సభ్యులు, ఉత్సవ నిర్వహణ కమిటీ బాధ్యులు, సుమారు 5 వేల మంది భక్తులు పాల్గొన్నారు.

## అంబర్పేట డివిజన్లోని ప్రేమనగర్ శ్రీ వీర అభయాంజనేయ స్వామి వారి దేవాలయంలో కనుల పండువగా శ్రీరామనవమి వేడుకలు



హైదరాబాద్ : ఏప్రిల్ 06బీ( వాయిస్ టూ డే): అంబర్పేట డివిజన్లోని ప్రేమనగర్ శ్రీ వీర అభయాంజనేయ స్వామి వారి దేవాలయంలో ఆదివారం శ్రీరామనవమి వేడుకలు కనుల పండువగా జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన సీతారాముల కళ్యాణ మహెూత్సవంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోగులకొండ ప్రతాప్ గౌడ్ మరియు తెలంగాణ రాష్ట్ర బీసీ విద్యార్థి విభాగం నాయకుడు రాజశేఖర్ గంగాపుత్ర పాల్గొని భక్తులకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రాజశేఖర్ మాట్లాడుతూ ప్రజలందరిపై సీతారాముల వారి కరుణ కటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని సీతారాముల వారి ఆశీస్సులతో సుఖ సంతోషాలతో జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పురోహితులు లక్ష్మణచార్యులు, ఆచార్య ఆత్రియ, మరియు పవన్ మహేష్, వినయ్, సుధాకర్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# శాంతి చర్చలకు కేంద్ర ప్రభుత్వం ముందుకు రావాలి....

### పాటపై తూటా సభలో పలువురు వక్తలు..




సికింద్రాబాద్, ఏప్రిల్ 06 (వాయిస్ టుడే ప్రతినిధి): శాంతి చర్చలకు కేంద్ర ప్రభుత్వం సిద్ధం కావాలని, దోపిడి పీడనలు ఉన్నంత కాలం ప్రజా పోరాటాలు కొనసాగుతాయని పలువురు వక్తలు ఉద్ఘాటించారు. ప్రజా యుద్ధనౌక గద్దర్ అన్న పై కాల్పులు జరిపిన రోజును గుర్తు చేసుకుంటూ ఆదివారం రోజు గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గద్దర్ కుమారుడు సూర్యం అధ్యక్షతన సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ప్రముఖ రచయిత మీనా కందస్వామి, ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్, ప్రముఖ గాయని విమలక్క, అల్లం నారాయణ, జిలకర శ్రీనివాస్, శంకర్ లతోపాటు వివిధ సంఘాల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పాటకు మరణం లేదని గద్దర్ అన్నకు మరణం లేదని, కొంతమంది జీవించి మరణిస్తే, గద్దర్ అన్న లాంటివారు మరణించి జీవిస్తారని కొనియాడారు. గద్దర్ అన్న పై కాపులు జరిగి 18 సంవత్సరాల అయిన కాల్పులు జరిపింది ఎవరో ఇంతవరకు తెలియదని అన్నారు. ప్రజా ప్రజా సంస్కృతి ని పాలకులు నిశ్శబ్దంగా మారిస్తే గద్దర్ నిశ్శబ్దాన్ని బద్దలు కొట్టారని గుర్తు చేశారు. తెలంగాణ సమాజంలో 50 ఏళ్లకు పైగా భావ ప్రకటన స్వేచ్ఛ లేక ప్రశ్నించే గొంతుకలు పాలకులు అణచివేతకు గురవు తున్నాయని, ఆనాడు జరిగిన పరిణామాలు మళ్ళీ ఇప్పుడు జరుగుతున్నాయని, అణిచివేతలను ఎదుర్కోవాలంటే విప్లవకారుల ఐక్యతను కోరుకోవాలని విప్లవకారులందరూ ఒకతాటిపై కి రావలసిన సమయం ఆసన్నమైందని అందుకు వేదికగా గద్దర్ ఫౌండేషన్ ముందుంటుందని చెప్పుకొచ్చారు. ప్రజల పైన దోపిడీ చేస్తున్నటు వంటి వాళ్ళు, హింసను కొనసాగిస్తూ, ప్రజలను చీల్చుతూ ప్రజలు ఒకటి రాకుండా చేసి, వాళ్ళు పబ్బం గడుపు కుంటున్నారని,

భారతదేశంలో ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న అనేక సామాజిక రాజకీయ కారణాలను చూసినప్పుడు ముఖ్యంగా ఆదివాసులు చెంచులు దళితులు బీసీలు ప్రజలపై జరుగుతున్న దాడులు, మనుషుల మధ్య కులము తో అడ్డుగోడలు వేస్తున్నారని, మనుషులకు కనీసం జీవించే హక్కు లేకుండా పోతుందని వీటన్నింటి పైన పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రశ్నించే కవులను రచయితలను సామాజిక కార్యకర్తలను అర్బన్ నక్సరిగా కేంద్ర ప్రభుత్వం ముద్ర వేస్తుంది అన్నారు ఈ సంవత్సరంలో 145 మందిని ఆదివాసులను మావోయిస్టులుగా ముదిరివేసి హత్య చేశారన్నారు, 20 26 వరకు నక్సలిజం నిర్మిస్తామని అమిత్ షా ప్రకటించడం సిగ్గుచేటు అన్నారు. మావోయిస్టులు ప్రకటించిన చర్చలకు సిద్ధమని ప్రకటించినందుకు కేంద్ర ప్రభుత్వం చర్చిలకు అంగీకరించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలు చేపట్టాలని అన్నారు హింస లేని సమాజం కావాలని రాజ్యాంగం కల్పించిన జీవించే హక్కును కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైగర్ చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్ జనసేన పార్టీ జాతీయ అధికార ప్రతినిధి వేములపాటి అజయ్ కుమార్ గద్దర్ ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి జివి సూర్యకిరణ్ డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్ బి సి కే పార్టీ అధ్యక్షుడు జీలకర్ర శ్రీనివాస్ జర్నలిస్టు ఆశ శ్రీరాములు సాంబమూర్తి ఆర్ వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

# సంక్రాంతి స్వర్ణ నంది పురస్కారం అందుకున్న తొర్రూరు చిన్నారులు



వాయిస్ టుడే తొర్రూరు ఏప్రిల్ 6: భారత్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన సంక్రాంతి స్వర్ణ నంది పురస్కార వేడుక కార్యక్రమంలో కూచిపూడి నృత్య ప్రదర్శనలో తొర్రూరు డివిజన్ కేంద్రానికి చెందిన బేడ బుడగ జంగాల ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి దళిత రత్న అవార్డు గ్రహీత డాక్టర్ తూర్పాటి పాండు మనవరాలు తూర్పాటి కీర్తి కిరీటాలు చిన్నారులు తూర్పాటి బన్శాలి,కిన్నెర ప్రశాలి ప్రతిభ పాటవాలను గుర్తించి సంక్రాంతి స్వర్ణ నంది పురస్కారాన్ని అందించి సత్కరించినట్లు భారత్ ఆర్ట్ అకాడమీ ఫౌండర్ లలితారావు తెలిపారు. ఈ సందర్భంగా తొర్రూర్ పట్టణానికి చెందిన తూర్పాటి నీలేష్-రూపా దంపతుల కూతురు తూర్పాటి బాన్శాలి, కిన్నెర ప్రకాష్- వైశాలి దంపతుల కూతురు కిన్నెర ప్రశాలి లు భారత్ ఆర్ట్స్ అకాడమీ ఫౌండర్ లలితారావు చేతుల మీదుగా సంక్రాంతి స్వర్ణ నంది పురస్కారం అందుకున్నారు. పురస్కారం అందుకున్న విద్యార్థుల గ్రాండ్ ఫాదర్ తూర్పాటి పాండు మాట్లాడుతూ మా మనవరాళ్లు కూచిపూడికి ఎంపికై అవార్డు అందుకోవడం సంతోషకరమన్నారు. రానున్న రోజుల్లో మంచి ప్రతిభ కనబరిచి గుర్తింపు సాధించాలని కోరారు.అనంతరం తూర్పాటి బన్శాలి, కిన్నెర ప్రశాలి మాట్లాడుతూ భవిష్యత్తులో కూచిపూడి నృత్యానికి వన్నె తెచ్చేందుకు కృషి చేస్తామని అన్నారు.తమ ప్రతిభను గుర్తించి పురస్కారాన్ని అందించిన భారత్ ఆర్ట్ అకాడమీ ఫౌండర్ లలితారావు, ఆ సంస్థ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.సంక్రాంతి స్వర్ణ నంది పురస్కారం అందుకున్న తూర్పాటి బాన్శాలి, కిన్నెర ప్రశాలి లను బేడ బుడగ జంగాల ప్రతినిధులు పలువురు అభినందనలు తెలిపారు.




# సీతారామ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మేయర్ గుండు సుధారాణి దంపతులు

వరంగల్ ( వాయిస్ టుడే ) : శ్రీ సీతారాముల స్వామి వారి అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలని, ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ మాజీ రాజ్యసభ సభ్యురాలు గుండు సుధారాణి అన్నారు. ఆదివారం రోజున శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని 42 వడివిజన్ రంగశాయిపేటలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో జరిగిన కళ్యాణ మహోత్సవంలో గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి ప్రభాకర్ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించినారు. ఈ సందర్భంగా గుండు సుధారాణి మాట్లాడుతూ రంగసాయిపేటలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని భద్రాచలం తరువాత ఈ దేవాలయంలో అంత ఘనంగా ఉత్సవాలు జరుపుతారని బండ్లు తిరగడం, ధ్వజారోహణం, చిన్న రథం, పెద్ద రథాలు తిరగడం ఈ రంగసాయిపేటలోని ఈ దేవాలయ ప్రాముఖ్యత అని ఆమె అన్నారు. ఈ ఉత్సవాలకు 42 వడివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ మరియు దేవాలయ ఉత్సవ కమిటీ సభ్యుల విజ్ఞప్తి మేరకు కార్పొరేషన్ ద్వారా లైటింగ్ సౌకర్యంతో పాటు సౌండ్ సిస్టంలను కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ ఉత్సవాలలో 42 వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, మాజీ కార్పొరేటర్ కేడల పద్మ జనార్ధన్, మహిళా నాయకురాలు మంతెన సునీత, ఆలయ చైర్మన్ పులిగిల్ల వెంకటరామ నరసింహశాస్త్రి, దేవాలయ ప్రధాన అర్చకులు శ్రీధరాచార్యులు, వేద బ్రాహ్మణులు వెలిదే నరసింహమూర్తిశర్మ, వేలిదే భార్గవశర్మ, వెలిదే ప్రదీప్ శాస్త్రి, దేవాలయ ఈవో వెంకట్రావు లతోపాటు ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఇండియన్ ఆర్మీకి ఎంపికైన యువకులను సన్మానించిన రాజ్ కుమార్ రెడ్డి

నారాయణపేట, వాయిస్ టుడే: ఇండియన్ ఆర్మీ, నేవి, టెరిటోరియల్ విభాగాలకు నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలానికి చెందిన పలువురు యువకులు ఎంపికయ్యారు. మండలానికి చెందిన టి.ఆనంద్, బి.రవికుమార్, వివేక్, ఊషప్ప, అనిల్ కుమార్, టి.శ్రీకాంత్, చింటు నాయక్, శ్రీకాంత్, కుమార్ గౌడ్, ఉషనప్ప, శివ, సిద్ధూ, యోగేష్, పవన్ కుమార్, రఘువర్ధన్ లు ఎంపికయ్యారు. విషయాన్ని తెలుసుకున్న భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి ఇండియన్ ఆర్మీ తదితర విభాగాలకు దామరగిద్ద మండలానికి చెందిన యువకులను ఆదివారం నారాయణపేటలో సన్మానించారు. దామరగిద్ద మండలానికి చెందిన యువకులు ఎంపిక కావడం సంతోషకరమని అన్నారు. అంతకుముందు ఆర్మీ తదితర విభాగాలకు ఎంపికైన యువకులను రాజ్ కుమార్ రెడ్డి శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, పోలీసు పటేల్ మధుసూదన్ రెడ్డి, గోపాల్ గౌడ్, రుద్రారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అనిల్, శివరాజ్, ఎం.సంతోష్, అశోక్, వెంకటరావు, నాగురావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా రాములోరి కళ్యాణం

## సీతారాముల కళ్యాణంలో పాల్గొన్న భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి

నారాయణపేట, వాయిస్ టుడే: శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని నారాయణపేట జిల్లాలోని పలు గ్రామాల్లో జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాల్లో భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి... ఫౌండేషన్ సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్థులతో కలిసి పాల్గొని సీతారాములను దర్శించుకున్నారు. ఇందులో భాగంగా కోయిలకొండ మండలం కోత్లాబాద్ గ్రామంలో, అప్పిరెడ్డిపల్లి గ్రామంలోని శ్రీ నిర్మలానంద గౌనోళ్ల రాంరెడ్డి రాజయోగి అచలగురు ఆశ్రమం,సీతారాముల దేవాలయంలో, అప్పిరెడ్డిపల్లి దేవునిగుట్ట దేవాలయ ప్రాంగణంలో జరిగిన సీతారాముల కళ్యాణ మహోత్సవాల్లో రాజ్ కుమార్ రెడ్డి పాల్గొని సీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతారాముల ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, పోలీసు పటేల్ మధుసూదన్ రెడ్డి, గోపాల్ గౌడ్, రుద్రారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అనిల్, శివరాజ్, ఎం.సంతోష్, అశోక్, వెంకటరావు, నాగురావు, శ్రీనివాస్, ఆయా దేవాలయాల నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# విశ్వనాదకాలనీలో కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణం..



వరంగల్ ( వాయిస్ టుడే ) మార్చి 06: గ్రేటర్ వరంగల్ 41వ డివిజన్లోని విశ్వనాదకాలనీలో ప్రసిద్ధ అభయాంజనేయుని ఆలయంలో కళ్యాణ మహోత్సవాలకు ఆలయ చైర్మన్ కర్నె రవీందర్ ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన పూజారి జాగర్లపూడి కోటయ్యశర్మ మంత్రోచ్చరణలతో ఎమ్మార్వో తోట రవీందర్, సుంకరి వెంకటరమణ దంపతుల ఆధ్వ్యర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య.. వరంగల్ కోఆపరేటివ్ బ్యాంకు చైర్మన్, బీజేపీ రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు. కార్పొరేటర్లు పోశాల పద్మస్వామి, మరుపల్ల రవి, గుండేటి నరేందర్, కర్నె రవీందర్, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నామోజు కనకాచారి ఆలయానికి పల్లకిని విరాళంగా అందివ్వగా రాత్రి కాలనీలో కళ్యాణ రామున్ని ఊరేగించారు. శంభునిపేట కార్యసిద్ధి హనుమాన్ ఆలయంలో శంభునిపేట పరపతి సంఘం, హనుమాన్ సేవా సమితిల ఆధ్వర్యంలో పూజారి .భార్గవశాస్త్రి చేతుల మీదుగా సీతారాముల కళ్యాణోత్సవం కన్నుల పండుగగా జరిగింది. ఈ వేడుకల్లో కార్పొరేటర్ పోశాల పద్మస్వామి, దేవులపల్లి దయాకర్, శ్రీనాద్, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు. విశ్వనాదకాలనీలోని గోకులంలో, గణేష్నగర్ హనుమాన్ మందిరంలో, నాయుడు పెట్రోల్ పంపు వినాయకుని ఆలయంలో, తెలంగాణ కాలనీ, సాయినగర్ కాలనీ, రంగశాయిపేట యాదవవాడ హనుమాన్ ఆలయంలో సీతారాముల కళ్యాణ వ హెూత్సవాలు ఘనంగా నిర్వహించారు.



# శివనగర్ రామాలయం లో వైభవంగా సీతారాముల కళ్యాణం

వరంగల్ ( వాయిస్ టుడే ) మార్చి 06: గ్రేటర్ వరంగల్ 34,వ డివిజన్ శివనగర్ రామాలయంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం కనుల పండుగగా వైభవంగా వేద బ్రాహ్మణుల మంత్రోత్సవాల మధ్య నిర్వహించారు. విశ్వావసునామ సంవత్సరం చైత్ర శుద్ధ నవమి ఆదివారం మధ్యాహ్నం 12. 05 నిమిషములకు పునర్వసు నక్షత్ర యుక్త మిధున లగ్న సుముహూర్తమున సీతమ్మ వారితో శ్రీరామచంద్రుడి కళ్యాణం ఆలయ పూజారి శివరామకృష్ణ మంత్రోత్సవాల మధ్య కన్నుల పండుగ నిర్వహించారు. సరిగ్గా 12.05 నిమిషములకు పూజారులు జిలకర బెల్లం పెట్టించి శ్రీరామచంద్ర మహాప్రభు,సీతమ్మ మెడలో తాళి కట్టించారు. సీతమ్మ తల్లి మంగళ సూత్రం, చింతాకు పతకం ఆలయ పూజారి భక్తులకు చూపించగా మంగళ సూత్రం, చింతాకు పతకం దర్శించుకొని జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేయడం తో ఆలయ ప్రాంగణమంతా మార్మోగిపోయింది. ఈ అద్భుతమైన ఘట్టాన్ని భక్తులందరూ వీక్షించి తన్మయత్వం చెందారు. కళ్యాణ మహోత్సవానికి మాజీఎమ్మెల్యే నన్నపనేని నరేందర్, మాజీ కార్పొరేటర్ శామంతుల ఉషశ్రీ శ్రీనివాస్ హాజరయ్యారు. కళ్యాణం మహోత్సవంలో ప్రధాన కార్యదర్శి, మంచాల కృష్ణమూర్తి, వద్నాల సదానందం, చింతం యాదగిరి, శ్రీరామ్ రాజేష్, బుదా రపు భాస్కర్, డాక్టర్ బండి రమేష్, శామంతుల బిక్షపతి, కార్యవర్గ సభ్యులు, డివిజన్ పెద్దలు, ప్రజలు పాల్గొని స్వామి వారి కటాక్ష వీక్షణాలకు పాత్రులైనారు, పెద్ద సంఖ్యలో భక్తులు రావడంతో దేవాలయ ప్రాంగణం అంతా కిక్కిరిసిపోయింది.ఆలయ కమిటీ వారు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగ కుండా అన్ని రకాలుగా ఏర్పాట్లు చేశారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరిగింది.



# సోమేశ్వరాలయంలో వైభవంగా సీతారాముల వారి కళ్యాణం..

## పాల్గొన్న పట్టణ పుర ప్రముఖులు..

## పెద్ద ఎత్తున అన్నదానం

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- భువనగిరి పట్టణంలోని అతి పురాతన శ్రీ శ్రీ పచ్చలకట్ట సోమేశ్వర ఆలయంలో ఈరోజు శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయ చైర్మన్ కొల్లూరి రాజు బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సీతారాముల కళ్యాణం నిర్వహించడం జరిగింది. ఆలయ ప్రధాన పూజారి శ్రీ కప్పగంతుల నాగరాజు శర్మ గారి ఆధ్వర్యంలోని అర్చకుల బృందం వేదమంత్రోచరణ మధ్య వైభవంగా రాముల వారి కల్యాణ మహోత్సవాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించడం జరిగింది. గంగరాజు సతీష్ బ్రదర్స్ చెన్న స్వాతి మహేష్ దంపతులు హీరేకార్ అమర్నాథ్ తదితర దాతలు కళ్యాణంలో కూర్చోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఎండి అవేస్ చిస్తీ,మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మంగ ప్రవీణ్ ఆలయ మాజీ చైర్మన్లు బచ్చు శ్రీనివాస్ గుప్తా దేవరకొండ నరసింహా చారి బిజెపి నాయకులు రత్నపురం బలరాం, మాయ దశరథ ,చందా మహేందర్ గుప్తా, ఉత్సవ కమిటీ అధ్యక్షులు రత్నపురం శ్రీశైలం, బి ఆర్ ఎస్ నాయకులు మాజీ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, ఏ.వి. కిరణ్ కుమార్, రచ్చ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు ఈరపాక నరసింహ, డాకూరి ప్రకాష్, దర్గాయి హరి ప్రసాద్, భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ అనుబంధం అలయమైన శివాలయాల్లో అంగరంగ వైభవంగా శ్రీసీతారామాచంద్రస్వామి కల్యాణ మహోత్సవం

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: వేద మంత్రాలు,మంగళ వాయిద్యాల నడుమ కళ్యాణ తంతును నిర్వహించారు.... భక్తుల రామ నామ స్వరణ నడుమ సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు...కల్యాణాన్ని ఆలయ సిద్ధాంతి,ప్రధానార్చకులు, ఆర్చకులు వైభవంగా నిర్వహించారు...కళ్యాణం లో ఆలయ ఈఓ భాస్కర్ రావు,ఆలయ అధికారులు,సిబ్బంది భక్తులు పాల్గొన్నారు...



# సైదాపూర్ గ్రామంలో శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం సైదాపూర్ గ్రామంలో శ్రీరామ నవమిని పురస్కరించుకుని శ్రీ సీతారాముల కళ్యాణం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామి వారి కృప వల్ల వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు సమృద్ధిగా పండాలని కోరారు. ఆలేరు నియోజకవర్గ,రాష్ట్ర ప్రజలందరూ ఈ ప్రజా ప్రభుత్వంలో సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నారు.

# యాదగిరిగుట్ట పాత గుండ్లపల్లి లో సీతారాముల కళ్యాణం మహోత్సవం.



వాయిస్ టుడే/యాదగిరిగుట్ట యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పాత గుండ్లపల్లి శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారామచంద్ర మహోత్సవంలో దంపతులుపాల్గొని స్వామివారి కన్యాదానం చేసి శ్రీ సీతాకళ్యాణం లో పాల్గొన్నారు ఈ సందర్భంగా స్వామివారి అమ్మవారి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు . హనుమాన్ టెంపుల్ లో అంగరంగ వైభవంగా నిర్వహించారు వేదమంత్రాలు మంగళ వాయిద్యాల నడుమ దంపతులను నిర్వహించారు... భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారి కృపకు పాత్రులు అయినారు అన్న ప్రసాదం స్వీకరించారు..



వాయిస్ టుడే
హైదరాబాద్
సోమవారం, 7 ఏప్రిల్ 2025



## తన జీవితమంతా కార్మికుల హక్కుల కోసం పోరాడిన మహనీయులు బిటి రణదీవే..

**సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు వెంకటేశ్వర్లు శ్రీనివాస్,**

**సిఐటియు వ్యవ స్థాపక అధ్యక్షుడు బిటి రణదీవే వర్ధంతి,**

తొర్రూర్ వాయిస్ టూడే ఏప్రిల్ 06: కార్మిక ఉద్యమ నేత సిఐటియు వ్యవ స్థాపక అధ్యక్షులు కామ్రేడ్ బిటి రణదీవే తన జీవితమంతా కార్మికుల హక్కుల కోసమే పోరాడిన మహెూన్నత వ్యక్తి అని,వారి ఆశయ సాధన కోసం కార్మికులంతా సంఘటితం గా ఉద్యమించాలని సిఐటియు తొర్రూర్ మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు కార్యదర్శి జమ్ముల శ్రీనివాస్ లు పిలుపు నిచ్చారు.ఆదివారం బిటి రణదీవే 35 వ వర్ధంతి సందర్భం గా తొర్రూర్ సిఐటియు కార్యాలయం లో మండల కమిటీ ఆధ్వర్యం లో కామ్రేడ్ బిటి రణదీవే చిత్ర పటాని కి పూల మాల వేసి నివాళ లు అర్పించారు.ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ.,నిరంతరం కార్మికుల హక్కుల కోసం పోరాడిన మహనీయులు చూపిన బాట లో అసంఘటిత కార్మికులంతా ఐక్యం గా ఉద్యమాల కు సిద్ధం కావాలని.,పోరాటాల తోనే తమ హక్కుల ను సాధించు కోవడం సాధ్య పడుతుందని అన్నారు.కార్యక్రమం లో వెంకన్న, బొమ్మనబోయిన. కుమార్, రామకృష్ణ,కార్మికులు,తదితరులు,పాల్గొన్నారు.




## హిందూ ముస్లిం భాయి భాయి

ఖమ్మం, ఏప్రిల్ 6 (వాయిస్ టుడే): రాములోరి కళ్యాణానికి వచ్చే భక్తుల దాహార్తి తీర్చేందుకు చల్లనిత్రాగు నీరు,మజ్జిగ పంపిణీ చేసిన ముస్లిం సోదరులు. మత సామరస్యాన్ని చాటుతూ హిందూ ముస్లిం భాయి భాయి అంటూ గత కొన్ని ఏళ్ళుగా ఈ కార్యక్రమాన్ని చేపడుతూ సమాజానికి మంచి సందేశాన్ని అందిస్తున్నారు.నగరంలోని 42 వ డివిజన్ నిజాంపేట్ మైనార్టీ యూత్ ఆధ్వర్యంలో శ్రీరామ భక్తులకు మజ్జిగ,మంచినీరు పంపిణీ చేశారు.వేసవి కాలంలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉండడంతో భక్తులు ఇబ్బంది పడకుండా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం భద్రాచలంలో నిర్వహిస్తామని,ఈ సంవత్సరం నిజాంపేట వైరా రోడ్ నందు నిర్వహించామని అన్నారు.మజ్జిగ పంపిణీలో రామభక్తులు పాల్గొని మజ్జిగను సేవించి ఆనందం వ్యక్తం చేశారని అదే విధంగా దేశంలో ప్రజలందరూ కూడా ప్రతి సంవత్సరం కలిసి మెలిసి కుల మతాలకు అతీతంగా ఆనందంగా పండగలు జరుపుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో యాకూబ్,షకీల్, ఇమ్రాన్, జావేద్, అబ్బాస్, మహమూద్ తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ ఎర్రా శ్రీకాంత్‌కు విప్లవ జోహార్లు



ఖమ్మం ఏప్రిల్ 6 (వాయిస్ టుడే): ఖమ్మం జిల్లా లో మార్క్సిస్టు పార్టీ ముద్దుబిడ్డ, సిఐటియు రాష్ట్ర నాయకులు,గ్రెయిన్ మార్కెట్ హమాలీ కార్మికులు,కిరాణా జాగిరీ మర్చంట్స్ కార్మికుల గుండెలలో సుస్థిర స్థానం సంపాదించిన కార్మిక పక్షపాతి,ప్రత్యేకించి అనేక కార్మిక పోరాటాలు నిర్వహించడంలోనూ,విజయాలు సాధించడంలోనూ ప్రముఖ పాత్ర వహించిన కామ్రేడ్ ఎర్రా శ్రీకాంత్ సిపిఎం అఖిల భారత మహాసభలకు ప్రతినిధిగా వెళ్లి మధురై లో మరణించడం దిగ్భ్రాంతికరం.కామ్రేడ్ ఎర్రా శ్రీకాంత్ గారు ఆర్టీసీ కార్మికోద్యమంతో మమేకమై స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ అభివృద్ధికి అనేక పర్యాయాలు విలువైన సలహాలు,సూచనలు అందిస్తూ అండగా నిలిచారు.1991 నుండి అనేక జాతీయ సమ్మెల్లో ఖమ్మం గ్రెయిన్ మార్కెట్ నుండి బలమైన కార్మిక ప్రదర్శనలు నిర్వహించడంలో ప్రముఖ పాత్ర వహించారు.1991 నుండి నూతన ఆర్థిక పారిశ్రామిక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా జరిగిన పోరాటాల్లో జాతీయ సమ్మెల్లో ఖమ్మం జిల్లా కార్మిక వర్గంతో మమేకమై ఎర్రా శ్రీకాంత్ అనేక ఐక్య పోరాటాల్లో ముందు బాగాన నడిచారు.ఆర్టీసీలో 1993 మరియు 2001 సంవత్సరం సమ్మెల లోనూ తర్వాత 2005,2015 మరియు ఆర్టీసీ కార్మికుల చారిత్రాత్మక 2019 సమ్మె సందర్భాల్లోనూ ఆయన ఆర్టీసీ కార్మికులను అంటిపెట్టుకొని సమ్మె జయప్రదం అయ్యే వరకూ ఖమ్మం లో అండగా నిలిచారు.ఐక్య కార్మికోద్యమాల నేతగా ఎర్రా శ్రీకాంత్ మరణం సమస్త కార్మికోద్యమాలకు తీరని లోటుగా భావిస్తున్నాం.తీవ్రమైన గుండెపోటుతో మరణించిన కార్మిక నేత ఎర్రా శ్రీకాంత్ మృతికి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఖమ్మం రీజియన్ మరియు డిపో కమిటీల తరఫున సంతాపం తెలియజేస్తూ నివాళులు,విప్లవ జోహార్లు అర్పిస్తున్నాం.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాం.

## తమవంతుగా ఆర్థిక సాయం అందించిన మాజీ సర్పంచ్ సంబ లక్ష్మిరాజం

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఏప్రిల్ 6: రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలో ఇటీవల సురకాని మల్లేశం రోడ్డు ప్రమాదంలో మరణించడంతో అతని కుటుంబ సభ్యులు భార్య జల, కుమారుడు గౌతమ్, కూతురు గీతిక హఠాత్తుగా ఆధారం కోల్పోయినారు. మానవత్వ దృక్పథంతో తన వంతుగా (బోయినిపల్లి మాజీ సర్పంచ్ సంభ లక్ష్మిరాజం) ఐదువేల రూపాయలను ఆదివారం రోజున ఆర్థిక సాయం కుటుంబ సభ్యులకు అందజేశారు. లక్ష్మిరాజం మాట్లాడుతూ: ఎవరైనా దాతలు ఉంటే తమ వంతుగా ఆర్థిక సహాయం అందించాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.



# యర్రా శ్రీకాంత్ మరణం పార్టీకి తీరనిలోటు

## సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు



ఖమ్మం, ఏప్రిల్ 6 ( వాయిస్ టుడే ) సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు మరియు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ యర్రా శ్రీకాంత్ (62 సం.లు) ఈరోజు అనగా ఆదివారం మధ్యాహ్నం తీవ్రమైన గుండెపోటుతో మధురైలో మరణించారు. పార్టీ అఖిల భారత మహాసభలలో పాల్గొనేందుకు ప్రతినిధిగా వెళ్ళిన శ్రీకాంత్ నిన్న మధ్యాహ్నం అస్వస్థతకు గురి కావడంతో మధురైలోని అపోలో ఆసుపత్రిలో జాయిన్ చేశారు. ఈ రోజు ఆదివారం మధ్యాహ్నం తీవ్రమైన గుండెపోటు రావడంతో ఆకస్మికంగా మరణించారు. వారి మరణం పార్టీకి తీరని లోటు. కామ్రేడ్ శ్రీకాంత్‌కు భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. శ్రీకాంత్ ఖమ్మం పట్టణంలో ఒక సాధారణ కార్మిక కుటుంబంలో జన్మించి విద్యార్థి దశలో ఎస్.ఎఫ్.ఐ. వైపు ఆకర్షితుడ్కె విద్యార్థి, యువజన ఉద్యమాలలో చురుకుగా పాల్గొని కీలక పాత్ర పోషించారు. గత 37 సం.లుగా కార్మికోద్యమంలో పనిచేస్తూ అనేక ప్రజా ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించారు. ఇంటర్మీడియెట్ వరకు చదివిన శ్రీకాంత్ 1980 సం.లో సిపిఎం పార్టీలో చేరి 1991 నుండి పూర్తికాలం కార్యకర్తగా పనిచేస్తున్నారు. శ్రీకాంత్ సతీమణి యర్రా సుకన్య కూడా ఖమ్మం పట్టణ ఐద్వా నాయకురాలిగా పనిచేస్తున్నారు. రెండు సార్లు కౌన్సిలర్‌గా ఎన్నికై భర్త బాటలో ప్రజా సేవలో ఉన్నారు.

**పార్టీలో బాధ్యతలు :** కామ్రేడ్ శ్రీకాంత్ 1982-84 వరకు ఎస్.ఎఫ్.ఐ.లో, 1991 నుండి సి.పి.ఎం. పూర్తికాలం కార్యకర్తగా, 1995లో సి.ఐ.టి.యు. ఖమ్మం పట్టణ కార్యదర్శిగా, 2002లో పార్టీ ఖమ్మం టౌన్ కార్యదర్శిగా, 2009లో పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. 2011లో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులుగా ఎన్నికై నేటికీ కొనసాగుతున్నారు. 2019లో పార్టీ రాష్ట్ర కమిటి సభ్యులుగా మొదటిసారిగా తీసుకున్నారు. తిరిగి 2021, 2025 సం.లలో జరిగిన రాష్ట్ర మహాసభల్లో కూడా రాష్ట్ర కమిటి సభ్యులుగా ఎన్నికైనారు.

**ఉద్యమ నేపథ్యం :** 14 సం.ల వయసులోనే ఉద్యమంలోకి రావడం జరిగింది. చంద్రబాబు ప్రభుత్వ కాలంలో అసంఘటితరంగ కార్మికులు 1300 మందిని సమీకరించి దీర్ఘకాలిక పోరాటం చేయటంవల్ల పి.ఎఫ్.లు, ఇతర సౌకర్యాలు సాధించటం జరిగింది. 2000 సం.లో జరిగిన విద్యుత్ ఉద్యమంలో కీలకపాత్ర పోషించారు. ఖమ్మం గ్రెన్‌మార్కెట్‌లో కార్మికులను ఏకంచేయడంతోపాటు, వేతనాలు, ఇతర సమస్యలపై పోరాటాలు నిర్వహించి ఫలితాలు సాధించారు. పట్టణ ఇళ్ళ స్థలాల సమస్యపై 10 సం.లపాటు జరిగిన సుదీర్ఘపోరాటానికి నాయకత్వం వహించటం జరిగింది. పట్టణ పేదలకు వెంకటగిరి, కోటనారాయణపురం, సత్యనారాయణపురం తదితర ప్రాంతాల్లో ఇళ్ళ స్థలాలు, ఇళ్ల సి.పి.ఎం. పోరాట ఫలితంగా వచ్చాయి. ఆ పోరాటాలన్నింటిలో శ్రీకాంత్ పాల్గొన్నారు. 2007 భూపోరాటం, 2004లో ఖమ్మం ఎం.ఆర్.ఓ. కార్యాలయం ఎదురుగా జరిగిన 9 రోజుల ఆమరణ దీక్షలో పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయం ముందు ఇండ్ల స్థలాల కోసం 5 రోజుల పాటు దీక్షలో పాల్గొన్నారు. విద్యుత్ పోరాటంలో 21 రోజులు జ్కెలు జీవితం గడిపారు. గ్రెన్ మార్కెట్ తరలింపును వ్యతిరేకిస్తూ అన్ని వర్గాలవారిని కలుపుకొని పోరాటాలు నిర్వహించడం ద్వారా మార్కెట్ తరలింపును తాత్కాలికంగా నిలుపుదలచేయడం జరిగింది. పట్టణంలో పార్టీ విస్తరణ, నిర్మాణంలో కీలకపాత్ర పోషించారు. శ్రీకాంత్ మరణం పార్టీకి, ప్రజా సంఘాలకు తీరని లోటని, ఆయన మరణానికి సంతాపం, కుటుంబానికి సానుభూతి తెలియజేస్తున్నట్లు నున్నా తెలిపారు.

## శ్రీరామనవమి సందర్భంగా న్యూ లక్ష్మీపురంలో శ్రీ సీతారాముల కళ్యాణం వైభోగం



ముదిగొండ మండలం ఏప్రిల్ 6 వాయిస్ టుడే : ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామం కోదండ రామాలయంలో శ్రీరామనవమి సందర్భంగా సీతారాములను ఊరేగింపుగా పల్లకి సేవ జరిగింది. స్థానిక కోదండ రామాలయం దేవస్థానం నుండి సాయిబాబా దేవస్థానం ఊరు అంతా సీతారాముల ఊరేగింపు పల్లకి సేవ శ్రీ ఆంజనేయస్వామి భక్తులు పల్లకి సేవ మోస్తూ శ్రీరామ జయ రామా జై జై రామ అంటూ ఊరేగింపు కొనసాగించారు. స్థానిక దేవస్థానం అర్చకులు కార్తీక్ ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ సభ్యులు పూజల యాదగిరి మరియు కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పల్లెపొంగు రమేష్, గ్రామస్తులు బసవయ్య,గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు ఉన్నారు.



## అంగరంగ వైభవంగా శ్రీ సీత రామ చంద్ర స్వామి కల్యాణం

**అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు**

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఏప్రిల్ 6 : బోయినపల్లి మండలం నీలోజిపల్లిలో శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. శ్రీ సీతారామ చంద్రుల ఆలయం ఆవరణలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కళ్యాణ వేదిక వద్దకు శ్రీ శీతా రామ చంద్రుల ఉత్సవ విగ్రహాలను సర్వంగ సుందరంగా అలంకరించి ఊరేగింపుగా తీసుకువచ్చి మేళ తాళల మధ్య వేద పండితుల మంత్రోత్సరణల మధ్య కళ్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కూస పద్మ కాంగ్రెస్ పార్టీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కూస రవీందర్ తో పాటు యువకులు, హనుమాన్ భక్తులు మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.



## “ రామ స్మరణ” తో భక్తి పారవశ్యమైన విద్యానగర్ కాలనీ

హుజరాబాద్ ఏప్రిల్ 6 (వాయుస్ టుడే): హుజురాబాద్ పట్టణంలోని విద్యానగర్ లో ఆదివారం ఉదయం 10 గంటల నుండి విద్యానగర్ కాలనీ వాసులు ఘనంగా శ్రీ సీతారాముల కల్యాణ మహెూత్సవాన్ని కన్నుల పండుగగా పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కళ్యాణ మహెూత్సవానికి భక్తులు సుమారు 500 మంది హాజరై తమ భక్తి పారవశ్యాన్ని చాటుకున్నారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య అంగరంగ వైభవంగా కళ్యాణం నిర్వహించారు. ఈ కళ్యాణంలో స్వామివారికి పట్టు వస్త్రాలు తలంబ్రాలు సమర్పించగా భక్తులతో విద్యానగర్ కిటకిట లాడింది. “రామ నామ “స్మరణతో కళ్యాణ వేడుక పరవశించిపోయింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. కార్యక్రమానంతరం తీర్థప్రసాదాలు భక్తులకు ఇచ్చి అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా భక్తులు తమకు ఎలాంటి అసౌకర్యాలు, ఇబ్బందులు కలగకుండా కళ్యాణ కార్యక్రమ నిర్వాహకులు చూశారని, అందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని భక్తులు తెలిపారు. కాగా దాతల సహకారంతో శ్రీ సీతారాముల కళ్యాణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యానగర్ లోని 25వ వార్డు, 30 వార్డు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## కన్నుల పండుగగా శ్రీ సీతారాముల కల్యాణం

**- పట్టు వస్త్రాలు సమర్పించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

వేములవాడ, ఏప్రిల్ 6 (వాయిస్ టుడే): వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహెూత్సవం వైభవంగా జరిగింది. కళ్యాణ మహెూత్సవనికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కుటుంబ సమేతంగా వేములవాడ మున్సిపల్ కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి పట్టు వస్త్రాలను స్వామి వారికి సమర్పించారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని ప్రభుత్వ విప్ కుటుంబ సమేతంగా దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి కల్యాణాన్ని తిలకించి స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## కమనీయం, రమణీయం శ్రీ సీతారాముల కళ్యాణం

**అంగరంగ వైభవంగా రాములోరి కళ్యాణ మహెూత్సవం**

ఇల్లందకుంట ఏప్రిల్ 6 (వాయిస్ టుడే): అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామ కళ్యాణం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. కళ్యాణ మహెూత్సవానికి భక్తులు అధికంగా పోటెత్తారు. ఈ వేడుకలో ముఖ్య అతిథులుగా హాజరైన స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, ఆయన సతీమణి శాలిని రెడ్డి కలిసి స్వామివారికి పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. అనంతరం కల్యాణ దృశ్యాన్ని భక్తులతో కలిసి తిలకించారు. పండితులు శ్రీరాముని కళ్యాణ ఘట్టాన్ని పూర్తిచేసి శ్రీరాముని గొప్పతనాన్ని భక్తులకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ%౨%“శ్రీరాముడు సత్యానికి, ధర్మానికి ప్రతీక. ఆయన్ను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ సన్మార్గంలో నడవాలి అన్నారు. తల్లిదండ్రులకు గౌరవం ఇవ్వడంలో రాముని జీవితం మార్గదర్శకం” అని అన్నారు.అలాగే ఆలయ అభివృద్ధికి అవసరమైన సహాయాన్ని ప్రభుత్వం ద్వారా అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.భవిష్యత్తులో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసి అన్ని వసతులతో తీర్చిదిద్దతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, కరీంనగర్ సీపీ గౌస్ ఆలం, అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్ , ఆలయ ఇంచార్జి ఈవో సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జిల్లా పార్టీ కార్యాలయంలో జెండా ఎగరవేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్.**

**జాతీయ భావజాలం, సిద్ధాంత బలంతోనే బిజెపి ప్రపంచంలోనే నెంబర్ వన్ పార్టీగా అవతరించింది.**

**జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**



కరీంనగర్, ఏప్రిల్ 06 (వాయిస్ టుడే): భారతీయ జనతా పార్టీ 45వ వ్యవస్థాపక ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఘనంగా చేపట్టారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయంలో జరిగిన పార్టీ ఆవిర్భావ వేడుకల్లో బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ పాల్గొని , పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. కరీంనగర్లోని విద్యానగర్, 38వ డివిజన్ 361వ పోలింగ్ బూత్ లలో జరిగిన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పాల్గొని పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలందరికీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్టు చెప్పారు. భారతీయ జనతా పార్టీ 45 ఏళ్ల ప్రయాణం ఎన్నో ఒడిదుడుకులు , అవమానాలను ఎదుర్కొని నేడు ఈ స్థాయికి చేరుకుందన్నారు. జాతీయ భావజాలం,సిద్ధాంత బలంతో పార్టీ ప్రపంచంలోనే నెంబర్ వన్ స్థాయికి చేరుకుందన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద కార్యకర్తలు కలిగిన ఏకైక పార్టీ బిజెపి యేనన్నారు. దేశం కోసం ధర్మ బద్ధంగా పనిచేసే బిజెపి పాలన పట్ల ప్రజలంతా విశ్వాసంతో ఉన్నారని తెలిపారు దేశంలో రెండు ఎంపీ స్థానాలతో ప్రారంభమైన బీజేపీ ప్రస్థానం నేడు వరుసగా మూడుసార్లు దేశాన్ని ఏలే స్థితిలో ఉందని, 16రాష్ట్రాలలో బిజెపి స్వతహాగా అధికారంలో ఉండి, ఆరు రాష్ట్రాల్లో కూటమి ద్వారా ప్రభుత్వాలను కొనసాగిస్తుందన్నారు. కోట్లాదిమంది కార్యకర్తల నిబద్ధత,జాతీయ భావం కారణంగానే బిజెపి ముందుకెళ్తున్నదని,పార్టీ కోసం ఎంతోమంది తన జీవితాలను త్యాగం చేశారని, ప్రజల సేవయే ముఖ్యంగా, దేశాభివృద్ధి లక్ష్యంగా పార్టీ పనిచేస్తున్నదని తెలిపారు. నగరంలోని ఆయా ప్రాంతాల్లో జరిగిన ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో బిజెపి నాయకులు నరహరి లక్ష్మారెడ్డి జాడి బాల్ రెడ్డి, కోమల ఆంజనేయులు, ఏల్కపల్లి రమేష్ గుండారపు సంపత్ ,రెడ్డి శ్రీనివాస్, శీతాల రమేష్ చంద్ర ,బండ రాకేష్, న్యాత ప్రవీణ్, భగత్ సేన, ఈశ్వర్, ఆంజనేయులు, మామిడి రమేష్,కొంగల రాజిరెడ్డి పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా పార్టీ ఆవిర్భావ వేడుకలు

గంగాధర,ఏప్రిల్ 06 (వాయిస్ టుడే): భారతీయ జనతా పార్టీ ఆవిర్భవ దినోత్సవ సందర్భంగా జండా ఆవిష్కరణలో కార్యక్రమంలో భాగంగా గంగాధర మండలంలోని వెంకంపల్లి గ్రామంలో జండా ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చొప్పదండి అసెంబ్లీ కన్వీనర్ పెరుగు శ్రవణ్ కుమార్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ ఆకులను,బూత్ అధ్యక్షులు గోగుల రాజు, గ్రామ నాయకులు మల్లేశం, అనిల్, రమేష్, మహేష్, శ్రీనివాస్, గణేష్, రాజు, సాయి, వేణు, వంశీ, గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## మహాశక్తి ఆలయాలంలో ఘనంగా రాములోడి కళ్యాణ మహొత్సవం

**కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ హాజరు**

కరీంనగర్, ఏప్రిల్ 06 (వాయిస్ టుడే): కరీంనగర్ పట్టణంలోని మహాశక్తి ఆలయంలో శ్రీరామ నవమి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పాల్గొని సీతారామ కళ్యాణ మహొత్సవాన్ని అశేష భక్త జన సందోహం మధ్య కమనీయంగా ఘనంగా నిర్వహించారు.





## మంగపేటలో ఘనంగా బిజెపి 45వ, ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

వాయిస్ టుడే ములుగు జిల్లా ప్రతినిధి మార్చి 6 మంగపేట: భారతీయ జనతా పార్టీ మండల కార్యాలయంలో మండల అధ్యక్షులు రావుల జానకి రావు ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరించి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ప్రతీ కార్యకర్త క్షేత్ర స్థాయిలో గ్రామాల్లోకి వెళ్లి బిజెపి పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించి కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే సబ్సిడీలు నిధులు పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో , జిల్లా కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ మెంబర్, చల్ల రామ్ కి, ప్రధాన కార్యదర్శి, నిడదవోలు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు, రామగాని నరేందర్, బూర సుధాకర్ గౌడ్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు, మద్దిని కృష్ణమూర్తి, కార్యదర్శి, ఇస్లావత్ శివకుమార్, ప్రచార కార్యదర్శులు, కాసర్ల మల్లారెడ్డి, మినుగు తిరుపతి, బూత్ అధ్యక్షులు, గుండారపు రోహిత్, శంకర్, కర్రీ శ్రీనివాస్, సునీల్ పాల్గొన్నారు.



## మానకొండూర్ నియోజక వర్గంలో ఘనంగా శ్రీరామ నవవి ఉత్సవాలు

మణకొండూర్,ఏప్రిల్ 06(వాయిస్ టుడే): శ్రీరామనవమి సందర్భంగా మానకొండూర్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాలలో నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహొత్సవాలకు స్థానిక శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన దేవతమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు తీర్థ ప్రసాదాలు ఇచ్చి ఆశీస్సులు ఆయనకు అందజేశారు. తిమ్మాపూర్ మండలం అల్గునూర్ గ్రామంలో జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణ మహొత్సవంలో,తిమ్మాపూర్ మండలం పొలంపల్లి గ్రామంలో, మానకొండూర్ మండల కేంద్రంలో జరిగిన శ్రీరామనవమి వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరయ్యారు. ఇల్లంతకుంట మండలం రామోజీపేట గ్రామంలోని శ్రీ సీతారామస్వామి దేవాలయంలో జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణ మహొత్సవంలో, సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో ఎమ్మెల్యే సత్యనారాయణ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, భక్తుల కోరిక మేరకు బోరింగు, ఆలయానికి వచ్చే భక్తుల కోసం విశ్రాంతిభవన నిర్మాణానికి ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వం సత్యనారాయణ మాట్లాడుతూ శ్రీరాముని చరిత మనకు నిత్యం ఆదర్శం కావాలన్నారు. భక్తి, శ్రద్ధలతో జరిగే ఇలాంటి ఉత్సవాలు ప్రజల ఐక్యతను, సాంస్కృతిక విలువలను పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఆ శ్రీరాముని ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి ఇంట్లో స్వాంతన, సంపద, శాంతి నిండాలని మనసారా కోరుకుంటున్నట్టు ఆయన అని తెలిపారు. ఈ వేడుకల్లో ఆయా మండలాలకు చెందిన పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## నేషన్ ఫస్ట్ నినాదంతో దేశసేవకు అంకితమైన అతిపెద్ద రాజకీయ పార్టీ బిజెపి



**బొంతల కళ్యాణ్ చంద్ర**

అల్గునూర్,ఏప్రిల్ 06 (వాయిస్ టుడే): నేషన్ ఫస్ట్ నినాదంతో దేశ సేవకు అంకితమైన ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి,సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర అన్నారు. 45వ వ్యవస్థాపన దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ నగరపాలక సంస్థ 8వ డివిజన్ అలుగునూర్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల తన స్వగృహంపై బొంతల కళ్యాణ్ చంద్ర పార్టీ పతాకాన్ని ఎగరవేసి,పార్టీ ఫౌండర్స్ కు ఘన నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళ్యాణ్ చంద్ర మాట్లాడుతూ 44 ఏళ్ల కఠోర శ్రమ, పోరాటం ,త్యాగాలతో పార్టీ ఈ స్థాయికి ఎదిగిందని, బిజెపిని ఈ స్థాయికి తీసుకురావడానికి పార్టీలోని ఎంతోమంది మహానుభావులు విశేష కృషి చేశారని, పార్టీకి వారు చేసిన సేవలు మరువలేనివన్నారు. నేషన్ ఫస్ట్ అనే నినాదమే ఊపిరిగా జీవిస్తూ , దేశ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు పగలు రాత్రి శ్రమిస్తున్న కార్యకర్తలే బిజెపికి అతి పెద్ద బలమన్నారు. అలాంటి కార్యకర్తల బలంతోనే నేడు ప్రపంచంలోనే బిజెపి అతిపెద్ద పార్టీగా అవతరించిందన్నారు. దేశసేవ, ప్రజా సేవ కోసం పరితపించే కార్యకర్తలు నాయకులు కేవలం బిజెపిలోనే ఉంటారని పేర్కొన్నారు. దశాబ్దాలుగా దేశాన్ని పరిపాలించిన పార్టీలు కేవలం రాజకీయాలే చేసి వారి ఎదుగుదల కోసమే ప్రయత్నం చేశాయని విమర్శించారు. బిజెపి అధికారంలో ఉన్నప్పుడు స్వార్థక ప్రయోజనాల కోసం పనిచేయలేదని, నిరంతరం దేశం సంక్షేమ అభివృద్ధి కోసం ఆలోచించి పని చేసిందన్నారు. స్వచ్ఛమైన,పారదర్శక పాలన కొనసాగిస్తూ,అభివృద్ధి ప్రయోజనాలు నేడు ఎటువంటి వివక్ష లేకుండా చివరి దశలో ఉన్న పేదలకు చేరే విధంగా జవాబు దారితనంతో బిజెపి ప్రభుత్వాలు దేశవ్యాప్తంగా కొనసాగుతున్నాయన్నారు.



## కాంగ్రెస్ పార్టీ సంస్థగత మార్పులకు శ్రీకారం

**తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా బండారి రమేష్ నియామకం**

మానకొండూర్,ఏప్రిల్ 06 (వాయిస్ టుడే): కాంగ్రెస్ పార్టీలో మార్పులకు పార్టీ జిల్లా అధిష్టానం శ్రీకారం చుట్టింది. పార్టీని మరింత బలోపేతం చేయడం, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులను సన్నద్ధం చేయడం కోసం జిల్లా అధిష్టానం ఈ చర్యలకు ఉపక్రమించింది. పార్టీలో యువతకు అవకాశాలు ఇస్తూనే పార్టీ కోసం కష్టపడి పని చేసిన నాయకుల సేవలను గుర్తిస్తూ వారికి జిల్లా పార్టీ కార్యవర్గం లో సముచిత స్థానం కల్పించాలన్నదే ఇందుకు కారణమని పార్టీ అధిష్టానం పేర్కొన్నది. అందులో భాగంగానే తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా పోలంపల్లి మాజీ ఎంపీటీసీ బండారి రమేష్ ను పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నియమించారు. పోలంపల్లి గ్రామంలో శ్రీరామ నవమి వేడుకలకు హాజరైన సందర్భంగా రమేష్ కు ఆయన నియామక పత్రం అందజేశారు. మండల పార్టీ అధ్యక్షుడుగా నూతనంగా నియామకమైన బండారు రమేష్ ను అభినందిస్తూ మండలంలో పార్టీ పటిష్టతకు,పార్టీ శ్రేణుల్లో ఐక్యతకు పాటుపడాలని, స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఇప్పటి నుంచే కష్టపడి పని చేయాలని ఆయన ఆదేశించారు. ఇప్పటి వరకు తిమ్మాపూర్ మండల పార్టీ అధ్యక్షునిగా కొనసాగిన మోరపల్లి రమణారెడ్డి సేవలను గుర్తిస్తూ జిల్లా పార్టీలో బాధ్యతలు అప్పగిస్తామని డాక్టర్ కవ్వంపల్లి పేర్కొన్నారు. పార్టీలో జవసత్వాలు నింపడం కోసం యువతకు అవకాశాలు కల్పిస్తామని, గతంలో ఇచ్చిన హామీ మేరకు ఇక నుంచి యువతకు పార్టీలో బాధ్యతలు అప్పగిస్తామని కవ్వంపల్లి సత్యనారాయణ వివరించారు. %వా%ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, బొడిగె కొండయ్య, మామిడి అనిల్ కుమార్, కొత్త తిరుపతిరెడ్డి, భూదారపు శ్రీనివాస్, సిరిగిరి రంగారావు, గుంటి మల్లేశం, రెడ్డిగాని రాజు, కొత్తపల్లి వినోద్,డి సురేందర్ రావు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న 219 కోట్ల ట్రైకార్ రుణాలివ్వాలని ఛలో గిరిజన సంక్షేమ భవన్

**గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బీమా సాహెబ్**



కరీంనగర్, ఏప్రిల్06 (వాయిస్ టుడే): ట్రైకార్ లో 2019-21 సంవత్సరాల్లో శాంక్షన్ అయి చెక్కులు సిద్ధంచేసి బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు పడని లబ్ధిదారులు ఏప్రిల్ 7 న హైదరాబాదులోని గిరిజన సంక్షేమ భవన్ ముందు జరిగే నిరసన కార్యక్రమానికి లబ్ధిదారులు తరలిరావాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బోడ మోహన్ నాయక్, జి.బీమా సాహెబ్ లు పిలుపునిచ్చారు. గిరిజన సంఘం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూరాజీవ్ యువ వికాసం పేరుతో నూతన పథకాన్ని రాష్ట్రప్రభుత్వం హడావిడిగా ప్రారంభించడం వలన ట్రై కార్ సంస్థ పూర్తిగా నిర్వీర్యమవుతుందనే అనుమానాలు కలుగుతున్నా యన్నారు. గత రాష్ట్ర ప్రభుత్వం ట్రైకార్ సంస్థ ద్వారా 2019-2021 సంవత్సరాల్లో గిరిజన యువతి యువకుల నుండి వేలాది దరఖాస్తులను స్వీకరించి అందులోనుండి 30 వేల మందికి రుణాలను మంజూరు చేస్తూ లబ్ధిదారులుగా గుర్తించిందన్నారు. వీరి బ్యాంకు ఖాతాల్లో జమ చేయడానికి 219 కోట్ల రూపాయల చెక్కులను రెడీ చేసి క్లియరెన్స్ కోసం ఆర్థిక శాఖకు పంపిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇస్తామని హామీ ఇవ్వడంతో లబ్ధిదారులు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారని అన్నారు. 30 వేల మంది గిరిజన యువతీ యువకులకు రుణాలను మంజూరు చేసి లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు వేయకుండా రద్దు చేయాలనే కుట్రలు చేస్తోందని ఆరోపించాయి. ప్రభుత్వం లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయకుండానే హడావిడిగా రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టడం లబ్ధిదారుల్లో తీవ్ర ఆందోళన కలుగుతోందని అన్నారు. వీరందరూ రాజీవ్ యువ వికాసం పథకంలో రుణాల కొరకు కొత్తగా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవడానికి వెళితే ఇప్పటికే రుణాలు తీసుకున్నట్టు చూపిస్తూ ఆన్ లైన్ దరఖాస్తులు తిరస్కరణకు గురవుతున్నాయని ఆరోపించారు. దీనితో వేలాది మంది గిరిజన యువత రాజీవ్ యువ వికాసం పథకంలో రుణాలు పొందకుండా అనర్హులుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షల మంది యువతకు రుణాలు ఇవ్వడమే లక్ష్యంగా రాజీవ్ యువ వికాసం పేరుతో నూతన పతకాన్ని ప్రారంభించింది. గత 50 సంవత్సరాలుగా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని ట్రైకార్ సమస్త ద్వారా గిరిజన యువతి యువకులకు రుణాలు మంజూరు చేస్తున్నారని అటువంటి ట్రైకార్ సంస్థను నిర్వీర్యం చేయడానికే రాజీవ్ యువ వికాసం పథకంలో విలీనం చేసిందని ఆరోపించారు. ట్రై కార్ సంస్థలో యూనిట్ కాస్ట్ 50 వెలనుండి 10 లక్షల వరకు రుణం పొందే అవకాశం ఉండగా రాజీవ్ యువ వికాసం లో 4 లక్షల వరకే రుణ సౌకర్యాలు కల్పించడం అన్యాయమన్నారు. కేవలం ఎన్నికల్లో లబ్ధి కొరకే దరఖాస్తుల గడువును కూడా తక్కువ సమయం ఇచ్చిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణం ట్రై కార్ సంస్థలో పెండింగ్ లో ఉన్న 219 కోట్ల రుణాలను తక్షణం విడుదల చేసి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయాలని ఏప్రిల్ 7 వ తేదీన చలో గిరిజన సంక్షేమ భవన్ ముందు శాంతియుతంగా నిరసన చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఉన్న ట్రైకార్ లబ్ధిదారులు తరలిరావాలని విజ్ఞప్తి చేశారు.

# గురుని బాట పట్టు మదిలో క్షణము విడవనట్టు...

## హంగార్ గా లో శ్రీరామనవమి సందర్భంగా పూజ్య శ్రీ డాక్టర్ బసవలింగ అవధూత..




కామారెడ్డి వాయిస్ టుడే ప్రతినిధి ఏప్రిల్ 6: కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం హంగర్గ గ్రామంలో శ్రీరామ నవమి సందర్భంగా ప్రవచన కార్యక్రమంలో భాగంగా పూజ్యశ్రీ డాక్టర్ బసవలింగ అవధూత మహారాజ్ (మల్లయ్య గిరి %ఒ% దేగల్ మడి ఆశ్రమ పిఠాధిపతి) గ్రామం చిల్లపల్లి, కుప్పనగర్ మండలం ఝరాసంగం జిల్లా సంగారెడ్డి ప్రవచన కార్యక్రమంలో ప్రవచనం మాట్లాడుతూ.... ప్రతిరోజు గుడికి వెళ్ళండి మీకు నచ్చిన గురువులను వారు చెప్పిన అడుగుజాడల్లో నడుచుకోండి ఏ గురు అయినా సరే ఆ గురు ఈ గురు అనే తేడా లేకుండా అందరూ గురువులు సమానంగా భావించి చూడండి. హనుమాన్ చాలీసా పారాయణం చేయండి. మీకు సమాజంలో మంచి గౌరవం పేరు ఉంది అంటే పది ఊర్ల వాళ్లు మీకు గౌరవం ఇస్తున్నారు అంటే మీ వెనుక గురు ఉన్నారని, ఇజ్జత్ ఇస్తున్నారు అంటే అదే ఇజ్జత్ తోని బతకాలి కానీ మనకు ఆ గురువు చెప్పిన మాటల్లో నడుచుకొని అదే గౌరవంతో ఉండాలి. గురువుల పేర్లు చెప్పి వాళ్ళ పేరు ఖరాబ్ చేయకండి బయట,మనము ఎలాంటి బట్టలు వేసుకున్నాం అని కాదు మన లోపల భక్తి ఉంటే చాలు, మీ నడక బాగుంటే చాలు, మీకు ఎంత ఆస్తి ఉన్న అంతస్తు ఉన్న, పేరు ఖరాబ్ చేసుకోవడానికి ఒక గంట సమయం చాలు రోడ్ల మీద తాగి తందనట అడి, రమ్మీ పత్తలట అడి, షేర్ మార్కెట్ చేసి మీ జిందగీ వెస్ట్ చేసుకోకండి.రోడ్ల మీద హెూటలల్ల తిని మీ కుటుంబం రోడ్డున పడేయకండి, ఆ భగవంతుడిని బాట పట్టండి.

నీకు ఎ దేవుడు నచ్చితే వారి నామస్మరణ చేయండి.
సంగీత రూపంలో పాట పడుతూ...
గురుని బాట పట్టు మదిలో క్షణము విడవనట్టు...
జ్ఞానమార్గం పట్టు గురుదేవ గురుదేవ నువ్వే దిక్కంటూ..
గురుని మరవరాదు గురుబోధ మరచి ఉండరాదు..
నిజము గనుక చూడు నిత్య దాన మరవరాదు..

భగవంతుని నామస్మరణ చేయటం వల్ల మనిషికి ఏ రూపంలో నైనా ముక్తి దొరుకుతుంది. రోజు ధ్యానం చెయ్యాలి, భగవంతుని నామ స్మరణ చేసుకోవాలి. సాదు సత్పురుషుల సేవ చేసుకోవాలి, ఆస్తి అంతస్తులు ఎన్ని ఉన్నా కానీ మనసు సమాధానం ఉండాలి, అప్పుడు శాంతి సమాధానం అనిపిస్తుంది. మనసు సమాధానం కావాలంటే ఏం చేయాలి, మనకు నచ్చిన సాధు సత్పురుషులు గురువులు దగ్గర కూర్చుంటే మనకు శాంతి అనిపిస్తుంది. వాళ్ళ మాట మన చెవిలో పడితే శాంతి అనిపిస్తుంది. జీవితంలో ఎన్ని సంపాదించిన మనతో పాటు ఏవి రావు పేరు ఒక్కటే వస్తుంది మంచి పేరు నలుగురికి దానం చేసే గుణం కలిగి ఉండాలి. గురువుకు గౌరవం ఇవ్వాలి తల్లితండ్రులు తరువాత మనకు మొదట గురువే ప్రతేక్ష్య దైవ స్వరూపం. తల్లిదండ్రులకు అన్నం పెట్టాలి వాళ్లు మనకు జన్మనిచ్చిన తల్లితండ్రులు మనం ఏం ఇచ్చి రుణం తీర్చుకోగలం ఆకలిసినప్పుడు ఇంత అన్నం పెడితే అదే గొప్పగా భవిస్తారు.

అనంతరం భక్తులందరికి అన్నప్రసాదం వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ ప్రవచన కార్యక్రమంలో తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర 3 రాష్ట్రల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనటం జరిగింది.



## గోవిందాపురంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

హుజూర్నగర్ బీఏప్రిల్ 6 (వాయిస్ టుడే) హుజూర్నగర్ పట్టణంలోని గోవిందాపురంలో శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీరామనవమి వేడుకలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నరిగిరి నాదుని రంగ భట్టాచార్యుల వేదమంత్రాలతో ఆ సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు చిట్యాల అమర్ నాథ్ రెడ్డి దేవాలయ అధ్యక్షులుకొలపాటి వెంకటేశ్వర్లు పిచ్చయ్య పల్నాటి అంజిరెడ్డి కొలపాటి రంగయ్య గిన్ రెడ్డి వెంకట్ రెడ్డి గుర్రం వెంకటరెడ్డి కొల వెంకట్ నారాయణ డిబి ఆర్ శ్రీనివాస్ గొర్రె వీరబాబు నాగేశ్వరరావు రామ్మూర్తి రమేష్ రాములు సురేష్ మరియు అశేష భక్తవాహిని పాల్గొన్నారు.



## రియల్ ఎస్టేట్ కార్యాలయంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

హుజూర్నగర్: ఏప్రిల్ 6 (వాయిస్ టుడే) హుజూర్నగర్ పట్టణం లోని శ్రీ సాయి బాలాజీ రియల్ ఎస్టేట్ కార్యాలయంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులుబొడ్డు గోవింద రావు, బీసీ సంఘం నాయకులు కర్నె కృష్ణ ఆధ్వర్యంలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణంలోని రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు, పట్టణ ప్రముఖులు మహిళలు ఇట్టి కార్యక్రమంలో అత్యధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది. అనంతరం భక్తులకు రియల్ ఎస్టేట్ వ్యాపార కమిటీ సభ్యులు తీర్థప్రసాదాలు , పానకం అందించడం జరిగింది.



## అమలుకాని, మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ

### ప్రజల పక్షాన నిలిచేది బీజేపీనే: నున్నా రవి కుమార్

పాలేరు, ఏప్రిల్ 6 (వాయిస్ టుడే ): భారతీయ జనతా పార్టీ 45 వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆదివారం కూసుమంచి మండలంలో కోక్యాతండా, నేలకొండపల్లి మండలంలో ముఠాపురం గ్రామాలలో జిల్లా ప్రధాన కార్యదర్శి, పాలేరు నియోజకవర్గం ఇంచార్జీ నున్నా రవి కుమార్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రపంచంలోనే అతి పెద్ద రాజకీయ పార్టీ భారతీయ జనతా పార్టీ నిలిచిందని,దేశంలో అత్యధిక సభ్యత్వం కలిగి, తెలంగాణ రాష్ట్రంలో 44 లక్షల పైన సభ్యత్వాలు కలిగిన పార్టీ భారతీయ జనతా పార్టీ అని తెలిపారు. ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన తరువాత దేశ భవిష్యత్తు కోసం భావితరాల కోసం అనేక ప్రజాహిత కార్యక్రమాలు చేస్తున్నటువంటి పార్టీ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో 2047 నాటికి ప్రపంచంలోనే నెంబర్ వన్ గా అత్యున్నతమైనటువంటి స్థానంలో భారత దేశం ఉండబోతుందని, వికసిత్ భారత్ అనే నినాదం తో ప్రధాని నరేంద్ర మోడీ ఆలోచనలు భావి భారత పౌరులకు ఒక గొప్ప వరం అని కొనియాడారు. జాతీయ నాయకులు, ఖమ్మం జిల్లా వాస్తవ్యులు పొంగులేటి సుధాకర్ రెడ్డి నాయకత్వంలో జిల్లాలో భారతీయ జనతా పార్టీ లక్షకు పైగా సభ్యత్వాలు కలిగి బలమైన రాజకీయ పార్టీగా అవతరించిందని చెప్పారు.పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అన్ని గ్రామాల్లో భారతీయ జనతా పార్టీ జెండా కాషాయ జెండా కమల వికాసం జరుగుతుందని స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా భారతీయ జనతా పార్టీ విజయం సాధిస్తుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.మోసపూరిత హామీలు, అమలు కానీ వాగ్దానాలను చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని,రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలను మోసం చేశారని తెలంగాణ ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ప్రత్యామ్నాయంగా భారతీయ జనతా పార్టీ వైపు ప్రజలు చూస్తున్నారని వివరించారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా భారతీయ జనతా పార్టీ పక్షాన ప్రజలు నిలబడతారని అన్నారు. అనేకమంది టిఆర్ఎస్ పార్టీ, ఇతర పార్టీల నుండి భారతీయ జనతా పార్టీలో చేరారు.భానోత్ సైదా నాయకత్వంలో 25 కుటుంబాలు భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి హట్యా నాయక్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు గడ్డం వెంకటేశ్వర్లు, మండల నాయకులు మహేందర్ నాయక్, నరేష్, గుండా ఉపేందర్ రెడ్డి,బి వెంకటరెడ్డి దాసరి వెంకటేశ్వర్లు, భూక్య ఉదయ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు...

## సరంపల్లిలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



కామారెడ్డి వాయిస్ టుడే ఏప్రిల్ 6: బీజేపీ గ్రామ అధ్యక్షుడు సంగీశెట్టి రాజు పార్టీ జెండా ఆవిష్కరించడం జరిగింది... ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా మీడియా సెల్ కన్వీనర్ సంగీశెట్టి నవీన్ మాట్లాడుతూ బీజేపీ ప్రతీ సామాన్యుడి నమ్మకాన్ని చూరగొంటోందని శ్యాంప్రసాద్ ముఖర్జి వేసిన పునాదుల ద్వారా ఆవిర్భవించి ప్రపంచంలోనే 13 కోట్ల సభ్యత్వం కలిగి ఉండి అతిపెద్ద పార్టీగా అవతరించిందని అన్నారు.దేశ అభివృద్ధి బీజేపీ ప్రభుత్వంతోనే సాధ్యం అని అన్నారు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో 6వ వార్డ్ లో బీజేపీ ఘన విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.




## కన్నుల పండుగగా సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహెూత్సవం



రామకృష్ణాపూర్ ఏప్రిల్ 6 (వాయిస్ టుడే) : రామకృష్ణాపూర్ పట్టణంలో శ్రీరామనవమి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక కోదండ రామాలయంలో సీతారామచంద్ర స్వాముల వారి కళ్యాణ మహెూత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. కళ్యాణ మహెూత్సవంలో భాగంగా వేద బ్రాహ్మణుల మంత్రోచ్ఛరణలు భాజా భజంత్రీలతో రామచంద్ర స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఒక్కరోజు ముందుగానే ఆలయ కమిటీ సభ్యులు ఆలయాలను ముస్తాబు చేసి సీతారామచంద్రస్వామి కళ్యాణానికి ప్రత్యేక ఏర్పాటు చేశారు. ఈ కళ్యాణ మహెూత్సవంలో చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, మందమర్రి ఏరియా జి.ఎం దేవేందర్ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు , వోడ్నాల శ్రీనివాస్, గాండ్ల సమ్మయ్య, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కమనీయంగా శ్రీ సీతారాముల కల్యాణం

భీమదేవరపల్లి, ఏప్రిల్ 6,( వాయిస్ టుడే) భారతరత్న "మాజీ ప్రధాని" పి.వి.నరసింహారావు స్వస్థలం వంగర గ్రామ కైలాస కల్యాణి క్షేత్రంలో వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకలను నిర్వహించారు. బ్రహ్మశ్రీ వేణుగోపాల శర్మ ఆధ్వర్యంలో వందలాది మంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకు ముందు పాత శివాలయం నుండి ఉత్సవ మూర్తులను కైలాస క్షేత్రం వరకు బాజా బజంత్రీల మధ్య తరలించారు. స్వామి వారికి పి.వి.కుటుంబీకుల తరపున పి.వి.మదన్ మోహన్ నూతన వస్త్రాలు బహూకరించారు. అదే విధంగా ముల్కనూరుకు చెందిన వస్త్ర వ్యాపారి చిదురాల అర్జున్ స్వరూప, సురేశ్ కూడ వస్త్రాలు సమర్పించారు. ఈ కళ్యాణోత్సవ కార్యక్రమంలో వంగర ఎస్సై గొల్లపల్లి దివ్య, అర్.వెంకటరెడ్డి, సతీష్ రెడ్డి, శ్రీరామోజు మొండయ్య, ఒల్లాలరమేశ్, బుచ్చిరెడ్డి, ఊసకోయిల ప్రకాశ్, కుమార స్వామి, బికె లక్ష్మీనారాయణ, కొండల్, తిరుపతి రెడ్డి, మల్లారెడ్డి, జనార్ధన్, పెరుమాల్లరవి, బిజెపి నాయకులు రామోజు శ్రీనివాస్, చంద్రారెడ్డి, కాల్వ సంపత్, ఆవుల రాజయ్య, మారెం సతీష్, గిన్నారపు కుమార్, అనీల్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి సేవ చేసిన ప్రతి మహిళా కార్యకర్తలకు న్యాయం చేస్తాం

### రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్



చేవెళ్ల.. ఏప్రిల్ 6(వాయిస్ టుడే)ప్రభుత్వం ఇచ్చే ప్రతి పథకాన్ని ప్రజలకు చేరువ చేసేందుకు కృషి చేయాలని, పార్టీ పిలుపును స్వీకరించి ప్రతి మహిళా కార్యకర్త ముందుకు రావాలని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పామెన జ్యోతిభీమ్ భరత్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆదివారం శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మహిళ విభాగం నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు.

జ్యోతి మాట్లాడుతూ మహిళా సాధికారతకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మహిళలు అందిస్తున్న సహకారం మరువలేనిదని అన్నారు. మహిళాలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, నేడు స్త్రీలు బయటకు వచ్చి పురుషులతో పోటీగా చదువుతూ, రాజకీయం చేస్తూ తమ విజయాన్ని సొంతం చేసుకుంటున్నారు.ఆధునిక కాలంలో ఆడది అబల కాదు సభల అనగా పురుషులతో సమాన స్థాయికి చేరుకోగలరని ఇదే స్ఫూర్తితో ముందుకు సాగి శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ ఇచ్చే ప్రతి పథకాన్ని ప్రజలకు చేరువ చేసేందుకు కృషి చేయాలని, పార్టీ పిలుపును స్వీకరించి ప్రతి మహిళా కార్యకర్త ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షులు, జనరల్ సెక్రటరీ, సెక్రటరీ, జిల్లా నాయకులు, శేరిలింగంపల్లి నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు, బ్లాక్ ప్రెసిడెంట్ లు, మండల్ ప్రెసిడెంట్లు, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందుల వల్ల రైతు ఆత్మ హత్య

చేవెళ్ల.. ఏప్రిల్ 6(వాయిస్ టుడే) శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలో ఆర్థిక ఇబ్బందుల వల్ల రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన శంకర్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శంకర్ పల్లి మండలంలోని చిన్న శంకర్ పల్లి గ్రామానికి చెందిన బద్ధం హనుమంత్ రెడ్డి(48) వారికి ఇద్దరు కుమారులు గత కొంత కాలంగా ఆర్థిక ఇబ్బందుల వల్ల కుటుంబ సభ్యులు భార్య మరియు కొడుకులతో గోడవపడి ఇంట్లో నుండి వెళ్లి మళ్ళీ ఇంటికి తిరిగి రాలేదని, కనపడటం లేదని అతని భార్య బద్ధం అనిత ఫిర్యాదు మేరకు శంకర్ పల్లి పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న క్రమంలో ఈ రోజు ఉదయం 08 గంటలకు స్థానికుల సమాచారం మేరకు చిన్న శంకర్ పల్లిలోని తన స్వంత వ్యవసాయ భూమిలో నిర్జీవంగా పడి ఉన్నదని తెలిసి, పోలీస్ వారు సంఘటన స్థలాన్ని పరిశీలించి మృత దేహాన్ని వారి కుటుంబ సభ్యుల మరియు ఇతరుల సమక్షంలోనే పంచనామా నిర్వహించి, పోస్ట్ మార్టం కి చేవెళ్ళ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి కుటుంబ సబ్యులు, బందువులు మరియు ఇతరుల సమాచారం మేరకు ఆర్థిక కారణాల వల్ల ఆత్మహత్య చేసుకొని చనిపోయాడని తెలిపారు . సరైన మరణ కారణం పోస్ట్ మార్టం తదుపరి నివేదిక ద్వారా తెలుసుకొని దర్యాప్తు చేస్తామని శంకర్ పల్లి సి ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

# ఘనంగా బీజేపీ 46వ ఆవిర్భావ దినోత్సవం



భీమదేవరపల్లి, ఏప్రిల్ 6,( వాయిస్ టుడే) భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు శ్రీరామోజు శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో 46వ పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. పార్టీ జెండా ఆవిష్కరించిన తదనంతరం శ్రీరామోజు శ్రీనివాస్ మాట్లాడుతూ 1980లో భారతీయ జనతా పార్టీ స్థాపించడం జరిగింది. అప్పడి నుండి ఇప్పటి వరకు నికార్సైన నిజాయితీగల కాషాయ కార్యకర్తలు పార్టీ లో పనిచేస్తున్నారు అంటే అది ఒక భారతీయ జనతా పార్టీలో మాత్రమే సాధ్యం, ఇప్పటివరకు ప్రపంచంలోనే నెంబర్ వన్ పార్టీ అయింది అంటే కేవలం కార్యకర్తల క్రమశిక్షణ తో మాత్రమే అది భారతీయ జనతా పార్టీ మాత్రమే సాధ్యం, రాబోయే కాలంలో తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలించే దిశగా అడుగులు వేస్తున్నాం. భీమదేవరపల్లి మండలంలో స్థానిక సంస్థల్లో కూడా వార్డు మెంబర్. సర్పంచ్. ఎంపీటీసీ. ఎంపీపీ. జడ్పీటీసీ వరకు కాషాయ జెండా రెపరెపలాడే వరకు పోరాటలు చేస్తాం అని ఈ సందర్భంగా తెలియజేసినారు. 10 సంవత్సరాల కాలంలో టిఆర్ఎస్ పార్టీ ఏ విధంగా రాష్ట్రాన్ని ఇబ్బందుల పాలు చేసిందో అంతకంటే ఎక్కువ అప్పుల ఊబిలోకి నెట్టింది రేవంత్ రెడ్డి పాలనలో 15 నెలల్లోనే ఆ పరిస్థితి రావడం చాలా బాధాకరం అన్నారు. తెలంగాణ అభివృద్ధి పథంలోకి వెళ్లాలంటే డబుల్ ఇంజన్ సర్కార్ భారతీయ జనతా పార్టీ అని ఇప్పటికే పలువురు గ్రామాలలో చిన్నపిల్లల నుంచి పెద్దలవరకి భారతీయ జనతా పార్టీ వస్తేనే తెలంగాణ అభివృద్ధి చెందుతుందని మాట్లాడడం గర్వకారణం. ఇదేరేపటి భారతీయ జనతా పార్టీ అధికారం రావడానికి బలమైన నమ్మకం. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య, జిల్లా కౌన్సిల్ మెంబర్ పైడిపల్లి పృథ్వీరాజ్ గౌడ్ జిల్లా నాయకులు మాచర్ల కుమారస్వామి, ఊస కోయిల కిషన్, కోడేటి బిక్షపతి, గుండెల్ని సదానందం, దొంగల వేణు, మహిళా నాయకురాలు అంబీర్ కవిత, అరుణాకర్ రెడ్డి, బండారి కరుణాకర్, బైరి సదానందం, శనిగారపు ఐలయ్య, లక్కిరెడ్డి మల్లారెడ్డి, దొంగల రాణా ప్రతాప్, బుజ్జపురి పృథ్వీరాజ్, బైరి సదానందం, ఆలేరు వికాస్, గద్ద రాజేందర్, నోముల బిక్షపతి,జ్ఞానేశ్వర్, ,మాడుగుల అజయ్, సిద్ధమల్ల రమేష్, గొల్లపల్లి నవీన్, బోడ రమేష్ తదితరు పాల్గొన్నారు.

# భద్రాద్రి అభివృద్ధికి నిధులు అడిగితే అరెస్టులు చేయడం సిగ్గుచేటు

**అన్నవరపు కనకయ్య**

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు**

**సిపిఎం నాయకులు తో పాటు సీపీఐ ఎంఎల్,బిఆర్ఎస్ పార్టీ నాయకులను వెంటనే విడుదల చేయాలి.**

**అరెస్టులపై ఉన్న చిత్తశుద్ధి, అభివృద్ధిపై చూపించండి.**

**సీఎం కి సిపిఎం హితవు.**



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఏప్రిల్ 6: భద్రాచలం అభివృద్ధికి నిధులు కేటాయించాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి పెట్టాలని కోరుతూ సిపిఎం పార్టీ భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు శాంతి యుతంగా నిర్వహిస్తుంటే నిన్న అర్ధరాత్రి అక్రమంగా అరెస్టులు చేయడం సిగ్గుచేటు అని , అరెస్ట్ చేసినవారిని వెంటనే విడుదల చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య అన్నారు. భద్రాచలంలో అరెస్ట్ చేసి పాల్వంచ మండల పోలీస్ స్టేషన్ కు తరలించిన సీపీఎం నాయకులు గడ్డం స్వామి, వైవీ రామారావు, బత్తుల వెంకటేశ్వర్లు తో పాటు సీపీఐ ఎంఎల్ బిఆర్ఎస్ పార్టీ నాయకులను కలిసి పరామర్శించారు. అనంతరం కనకయ్య మాట్లాడుతూ నాయకులను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. భద్రాద్రి అభివృద్ధి కోసం నిధులు కేటాయించకుండా ప్రతి సంవత్సరం భద్రాద్రి రాముడి పుణ్యక్షేత్రమైన భద్రాచలం కు వచ్చి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు ఇచ్చి .. నిధులను మరిచి భద్రాచలంపై చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరు పట్ల ఆయన మండిపడ్డారు . సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దశలవారీగా అధికార పార్టీ నాయకులకు జిల్లా అధికారులకు భద్రాచల గుడికి సంబంధించిన ఉన్నతాధికారులను కలిసి అనేకసార్లు విన్నవించినప్పటికీ నేటికీ ఎటువంటి సమాధానం లేదని ఆయన విమర్శించారు. వర్షాకాలం వచ్చినప్పుడల్లా గోదావరి కరకట్ట విషయంలో ఎటువంటి పురోగమన పద్దతి లేకుండా ప్రజల జీవితాలతో చెలగాటమాడుతూ అనేక సమస్యలను సృష్టిస్తున్న కరకట్ట విషయంలో ఎత్తు పెంచాలని చెబుతున్నప్పటికీ ఎటువంటి నిధులు కేటాయించకుండా ఉండటంవల్ల అనేక ఇబ్బందులు పడుతున్న సంగతి కాంగ్రెస్ ప్రభుత్వానికి కనబడట్లేదా అని ఆయన ప్రశ్నించారు . గతంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు కాలయాపన చేసిందని అధికారంలో కి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం భద్రాద్రి నీ అభివృద్ధి చేస్తామని చెప్పి సంవత్సర కాలం గడించినప్పటికీ నేటికి ఒక్కపైసా కూడా కేటాయించ కుండా ప్రజలను మోసం చేస్తున్న తీరు పై ఆయన మండిపడ్డారు. న్యాయమైన పోరాటం చేస్తున్న సిపిఎం నాయకులు పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ వైఖరి సరైనది కాదని ఆయన అన్నారు . ప్రజల కోసం భద్రాద్రి అభివృద్ధి కోసం శాంతియుతంగా ఆందోళన చేస్తున్నప్పటికీ ఈరోజు అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. దమ్ముంటే భద్రాద్రి కి నిధులు కేటాయించేల సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన చేయాలని ఆయన అన్నారు. న్యాయమైనటువంటి పద్ధతి ప్రకారం పోరాటం చేస్తున్న సిపిఎం నాయకులను ఇతర పార్టీ నాయకులను దొంగల్లాగా అర్ధరాత్రి ఇంటికి వెళ్లి ఇంట్లో ఉన్న వారిని బలవంతంగా బయటికి పిలిపించి కార్లలో నొక్కి ఇతర మండలాల పోలీస్ స్టేషన్లకు తీసుకువచ్చి ఇలా నిరంకుశ వైఖరిని ప్రదర్శించడం సరైనది కాదన్నారు .ఇప్పటికైనా చిత్తశుద్ధితో భద్రాద్రి అభివృద్ధికి నిధులు కేటాయించి న్యాయం చేయాలని అరెస్టు చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పోలీస్ స్టేషన్ కి వెళ్లి పరామర్శించిన వారిలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే బ్రహ్మచారి , లిక్కి బాలరాజు, రేపాకుల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు దొడ్డ రవి, భూక్య రమేష్, సీపీఎం పాల్వంచ మండల కార్యదర్శి కొండబోయిన వెంకటేశ్వర్లు, సిపిఎం నాయకులు కే సత్య, వినోద, అబీద తదితరులు పాల్గొన్నారు.



## సీతారాముల కల్యాణం.. ఉప్పరగూడెంలో సంబరం

పెద్దవంగర, ఏప్రిల్ 7 (వాయిస్ టుడే) : మండలంలోని ఉప్పరగూడెం గ్రామంలోని రామాలయంలో ఆదివారం శ్రీరామ నవమి సందర్భంగా సీతారాముల కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. తొలుత స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు విశేష అభిషేకాలు నిర్వహించారు. ఉత్సవమూర్తులను కల్యాణ వస్త్రాలతో అలంకరించి ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన వేదికపై కొలువుదీ ర్చాడు. అనంతరం వేద పండితులు వెంకటయ్య శర్మ ఆధ్వర్యంలో కల్యాణ క్రతువు ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా మాజీ సర్పంచ్ దుంపల జమున సమ్మయ్య, మాజీ ఎంపీటీసీ వేముల వెంకన్న వైభవంగా చేపట్టిన సీతారాముల కల్యాణం వేడుకకు హాజరయ్యారు. దుంపల శ్రీదేవి కుమారస్వామి దంపతులు పెళ్లి పెద్దలుగా వ్యవహరించి కన్యాదానం చేశారు. మహా మంగళ సూత్రానికి కోడషోపచారాలు చేసి భక్తులచే దర్శింపజేశారు. మంగళ వాయిద్యాల మధ్య వేదపండి తుల మంత్రోచ్చటన మధ్య బైన మేనక సునీల్ దంపతులు స్వామి పక్షాన అమ్మవారి గళసీమలో మంగళసూత్రాలను అలంకరించారు. అనంతరం ఉత్సాహ భరితంగా అక్షతారోపణ కార్యక్రమం నిర్వహించారు. అందులో వాడిన ముత్యాల తలంబ్రాలను భక్తులందరికీ పంచి పెట్టారు. వీటి కోసం భక్తులు పోటీలు పడ్డారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివ చ్చారు. భక్తులందరికీ ఆలయ చైర్మన్ వేముల బిక్షపతి, నిర్వాహకులు కల్యాణ విందు ఏర్పాటుచేశారు. క్రమాలు కొనసాగాయి. ఈ కార్యక్రమంలో భక్తులు వేముల రఘు, ఎండి షర్ఫుద్దీన్, దుంపల హరీష్, సందీప్, శోభన్, భాస్కర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం

**మారుమోగిన జైశ్రీరామ్ నామస్మరణ**

**ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన చిన్నారుల నృత్యాలు**

**శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి హాజరు**



వాయిస్ టుడే ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట/ రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి బొప్పాపూర్ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం లో 24వ వార్షికోత్సవం, శ్రీరామనవమిని పురస్కరించుకొని శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా ఆదివారం రోజున జరిపించారు. ఆంజనేయస్వామి మాలదారులు జై శ్రీరామ్ నినాదాన్ని ఆలయ ప్రాంగణంలో మారు మోగించారు. చిన్నారుల నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి సమక్షంలో ఆలయ వార్షికోత్సవం,సీతారాముల కళ్యాణం కన్నుల పండువగ జరిగింది. కార్యక్రమాల్లో భాగంగా ఉదయం 6 గంటలకు సుప్రభాత సేవ అనంతరం పూర్ణాహుతిని ముగించుకొని వేద పండితులు రాచర్ల విద్యాసాగర్ శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణమాచారి, నరసింహమూర్తిల మంత్రోచ్ఛరణ మధ్య స్వామి వారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకులు బొల్లు మల్లయ్య యాదవ్, పద్మ స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. డాక్టర్ జి.సత్యనారాయణ స్వామి భక్తులకు అన్న ప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి వారి ఆశీస్సులను పొందారు. లక్ష్మీ నరసింహ శర్మ, లింబాద్రి శర్మ, శ్రీధర్ శర్మ, కృష్ణ చైతన్య కళ్యాణ వేడుకలో పాల్గొన్నారు.

# కమనీయంగా సీతారాముల కళ్యాణం

**కనుల పండువగా సాగిన కల్యాణం వేడుక**

**పట్టువస్త్రాలు సమర్పించిన**

**వెనకదాసుల అశోక్ శర్మ**

**భక్తజనంతో పులకించిన పెద్దవంగర**

**పెద్దవంగర మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో మార్మోగిన రామనామం**





పెద్దవంగర ఏప్రిల్ 7 (వాయిస్ టుడే): త్రేతాయుగంలో స్వయంవరంలో సీతమ్మ చేయందుకున్న శ్రీరాముడు, కలియుగంలో జనహితం కోసం చైత్రశుద్ధ నవమి రోజున వివాహం చేసుకోవడం ఆనవాయితీగా వస్తోంది. రామచంద్రస్వామి పుట్టిన పునర్వసు నక్షత్రంలోనే ఆయన సీతమ్మను పరిణయమాడడం విశేషం. దివి నుంచి భువికి దిగి వచ్చి శ్రీరాముడికి పెద్దవంగర మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో ఆలయాల్లో ఆదివారం జరిగిన శ్రీ సీతారాముల కల్యాణాన్ని వీక్షించిన భక్తులు పులకించిపోయారు.

పెద్దవంగర మండల కేంద్రంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో భక్తుల జయజయ ధ్వానాలు, మంగళ వాయిద్యాలు, వేద పండితుల మంత్రోచ్చరణల నడుమ శ్రీ సీతారాముల వారి కల్యాణ వేడుక వైభవంగా జరిగింది. భక్తులు ఉదయమే పుణ్య స్నానాలు ఆచరించి ఆలయానికి చేరుకున్నారు. మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం తమ ఆరాధ్య దైవమైన శ్రీసీతారామచంద్ర స్వామి కల్యాణాన్ని కనులారా తిలకించారు.

కల్యాణ తంతు సాగిందిలా..

స్వామివారి ఉత్సవ మూర్తులను భక్తుల కోలాహలం నడుమ మంగళ వాయి ద్యాలతో కల్యాణ మండపానికి తీసుకొచ్చారు. ఆ తర్వాత సీతారామ, లక్ష్మణ ఆంజనేయ వారి చరిత్రను వెనుకదాసుల నవీన్ శర్మ వివరించారు. వెనుకదాసుల వంశస్థులు ఉపేంద్రయ్య శర్మ, రామచంద్రయ్య శర్మ, పెద్దయ్య శర్మలతో పాటు వారి కుటుంబ సభ్యులు వెనుకదాసు అశోక్ శర్మ, నవీన్ శర్మ, రఘు శర్మ స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. మధ్యాహ్నం శ్రీ సీతారాముల శిరస్సులపై అర్చకులు జీలకర్ర బెల్లం పెట్టారు. ఈ సమయంలో ఆంజనేయ స్వామి ఆలయం శ్రీరామ నామ స్మరణలతో మార్మోగింది. మాంగళ్యధారణ అనంతరం స్వామి, అమ్మవార్లు ముత్యాల తలంబ్రాలను పోసుకునే వేడుకను జరిపించారు. అనంతరం పాలకుర్తి దేవస్థాన మాజీ చైర్మన్ వెనుక దాసుల రామచంద్ర శర్మ మాట్లాడుతూ.. స్వామి వారి కృపకు పాత్రులు కావాలంటూ ఈ వేడుక విశిష్టతను వివరించారు. అనంతరం సతీ సమేతుడైన స్వామివారిని భక్తులు దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. పెద్దవంగర మండల కేంద్రానికి చెందిన ప్రముఖులు శ్రీరాం పురుషోత్తం (రాము) ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కల్యాణోత్సవానికి ప్రముఖులు కేతిరెడ్డి సోమనరసింహారెడ్డి, ఈదురు ఐలయ్య, శ్రీరామ్ సంజయ్, శ్రీరామ్ సుధీర్, నిమ్మల విజయ శ్రీనివాస్, అనపురం రవి, కూతురు అనుదీప్, అనపురం రాజు, చిలక బిక్షపతి, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం



వాయిస్ టుడే ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట/రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ గ్రామంలో గల శ్రీ రాజరాజేశ్వర స్వామి దత్తత దేవాలయమైన శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో కళ్యాణం ఆదివారం ఘనంగా జరిగింది. వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం నుండి పట్టు వస్త్రాలు లడ్డు ప్రసాదాన్ని పంపించారు. అర్చకులు వేణుగోపాల చారి నవీన్ చారి మనోహరా చారి కళ్యాణం వేదమంత్రోచ్చారణల మధ్య నిర్వహించారు. అనంతరం లడ్డు వేలంపాట వేయగా 50 వేల రూపాయలకు మోతె నరసింహారెడ్డి దక్కించుకున్నారు. స్వామివారికి 65 వేల రూపాయల విలువగల వెండి పాత్రలను పాముల శ్రీనివాస్ గౌడ్ అందించారు. భక్తులకు అన్నదానాన్ని డాక్టర్ జి సత్యనారాయణ స్వామి అందించారు. మున్నూరు కాపు సంఘం యువకులు భక్తులకు మంచినీటిని అందించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మోతే లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, మాజీ సర్పంచ్ నిమ్మ లక్ష్మీనారాయణ రెడ్డి, లద్దునూరి హనుమాన్లు, బొలగం సత్యనారాయణ గౌడ్, సూర నర్సయ్య, మాజీ ఉపసర్పంచ్ సిరిపురం మహేందర్, మాజీ ఎంపీటీసీ అపెరా సుల్తానా, భక్తులు పాల్గొన్నారు.ం



## చెలిమి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

వాయిస్ టుడే ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట/రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా చెలిమి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. మండుటెండలు, వేసవి కాలంలో ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం చాలా గొప్ప విషయమని, అధిక ఉష్ణోగ్రతతో బాడీ డిహైడ్రేషన్ కు గురి అయ్యి వడదెబ్బ సంభవించి మనుషులు మరణించే అవకాశాలు ఎక్కువ ఉన్నందున నీటిని అధికంగా సేవించాలని మానవతా దృక్పథంతో చలివేంద్రం ఏర్పాటు చేయడం వల్ల గ్రామస్తులు వీరిని అభినందిస్తున్నారు ఈ కార్యక్రమంలో సభ్యులు జక్కుల యష్పాల్, దుంపటి వీరాచారి, భట్టారి సంపత్ కుమార్, ములుగు లక్ష్మణాచారి,తోట సంతోష్, చందనం రాజు, కోల నర్సయ్య,బుర్రోజు బాలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



## శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సాయిబాబా దేవస్థానంలో సీతారాముల కళ్యాణం వైభోగం.

వాయిస్ టుడే ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట/ రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట్ మండల కేంద్రంలోని శ్రీ సాయిబాబా దేవస్థానం లోని శ్రీరామనవమి సందర్భంగా సీతారాములను ఊరేగింపుగా పల్లకి సేవ జరిగింది. స్థానిక ఆంజనేయస్వామి దేవస్థానం నుండి సాయిబాబా దేవస్థానం వరకు సీతారాముల ఊరేగింపు పల్లకి సేవ శ్రీ ఆంజనేయస్వామి భక్తులు పల్లకి సేవ మోస్తూ శ్రీరామ జయ రామా జై జై రామ అంటూ ఊరేగింపు కొనసాగించారు. స్థానిక దేవస్థానం పంతులు గుండయ్య పంతులు ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో దేవస్థానం కమిటీ సభ్యులు మరియు ఆంజనేయస్వామి మాలధారణ భక్తులు పాల్గొన్నారు.



## చెన్నకేశవస్వామి, శివాలయం మరమ్మత్తులకు భూమి పూజ

వాయిస్ టుడే ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట/ రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామంలో చెన్నకేశవస్వామి, శివాలయం శిథిలావస్థకు చేరుకోగా ఆలయ మరమ్మతులు చేపడుతూ గ్రామస్తులు నేడు భూమి పూజ కార్యక్రమాన్ని చేపట్టారు. పురోహితులు విశ్వనాథ శర్మ మాట్లాడుతూ 1000 సంవత్సరాల క్రితం కాకతీయులు, సామంత రాజుల కాలంలో రాచర్ల కోటను పరిపాలించి వారి పరిపాలన అంతరించిన తదనంతరం క్రమేనా చెన్నకేశవ స్వామి ఆలయం శిథిలావస్థకు చేరుకోగా దైవ అనుగ్రహంతో బొప్పాపూర్ గ్రామ ప్రజలు ముందుకు వచ్చి ఆలయ పునరుద్ధరణకు దాతల సహకారంతో శ్రీరామనవమి రోజున భూమి పూజ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వరుస కృష్ణారి, రామ భీమేశ్వర్, వంగాల వసంత్, ముత్యాల బాల్రెడ్డి, చల్ల మహేందర్ రెడ్డి, బొమ్మనమెని సత్యం, ఇల్లెందుల రాజిరెడ్డి, అల్లాడి ప్రేమ కుమార్, చింతల ధర్మయ్య, మిట్టపల్లి బాలయ్య, మొడుసు దేవరెడ్డి, మొడుసు బుచ్చిరెడ్డి, మొడుసు ఎల్లంరెడ్డి, పుల్లూరి బాలకిషన్, వంగాల రవీందర్, వంగాల శ్రీనివాస్, అల్లాడి అంజయ్య, నవకోటి మునిస్వామి, వంగ శివరాములు, చిదుగు దేవరాజు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## చేపల కోసం చెరువులో మునిగి వ్యక్తి మృతి

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా ఏప్రిల్ 6 : (జడ్చర్ల) నవాబుపేట్ మండలం పరిధిలో చేపల వేటకు వెళ్లి చెరువులో మునిగి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కాకర్ల పహాడ్ గ్రామంలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కాకర్ల పహాడ్ గ్రామానికి చెందిన మరిపల్లి కేశవులు(46)గ్రామ శివారులో గల ఉంగరం చెరువులో చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు మునిగి మృతి చెందినట్లు,ఆదివారం కేశవులు కుమారుడు వెంకటేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
సోమవారం, 7 ఏప్రిల్ 2025



## శ్రీరామ నవమి సందర్భంగా జగిత్యాల జిల్లా వ్యాప్తంగా సీతారాముల కళ్యాణం....

వాయిస్ టుడే మెటుపల్లి న్యూస్ ప్రతినిధి ఏప్రిల్06.. శ్రీరామ నవమి సందర్భంగా జగిత్యాల జిల్లా వ్యాప్తంగా రామాలయాలు, హనుమాన్ దేవాలయాలు రామనామ స్మరణతో మార్మోగాయి. జిల్లాలోని ప్రధాన ఆలయాలతో పాటు చిన్న ఆలయాలలో కూడా సీతారాముల కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వాములు పల్లకి ద్వారా ఊరు ఊర ఊరేగింపులతో జై శ్రీరామ్ జై శ్రీరామ్ అంటూ భజనలు చేసిన స్వాములు. మెటుపల్లి పట్టణంలోని కోదండ రామాలయంలో జరిగిన కల్యాణానికి కోరుట్ల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ పట్టు వస్త్రాలు సమర్పించి స్వామి వారి కల్యాణంలో పాల్గొన్నారు.

ఉదయం నుండి భక్తులు సీతారాములను దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరిస్తున్నారు. కన్నుల పండుగగా నిర్వహించిన సీతారాముల కళ్యాణం వీక్షించేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, మార్కెట్ చైర్మన్ కోన గోవర్ధన్,ఆలయ చైర్మన్ శ్రీనివాస్, మహాజన్ నర్సింలు,మాజి వైస్ చైర్మన్ చంద్రశేఖర రావు,బుచ్చిరెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేసిన పోలీస్,మున్సిపల్ సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.




## బిజెపి 46 వ ఆవిర్భావ దినోత్సవం సంధర్భంగా , శంకర్‌పల్లి మున్సిపల్‌లో బిజేపి జేండా అవిష్కరణ

చేవెళ్ల... ఏప్రిల్ 6(వాయిస్ టుడే) శంకర్ పల్లి మున్సిపల్ మండలం పరిధిలో భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భవ దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. అత్యవసర రోజుల్లో తెలంగాణ కోసం పోరాడి జైలుకు వేళ్ళిన సినియర్ బిజేపి నాయకులను సన్మానించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం అద్వర్యంలో, పేద ప్రజల అభ్యున్నతి కోసం ,ప్రధానమంత్రి మోడీ చేపట్టిన ,5 కేజిల సన్న బియ్యం పథకాన్ని ప్రజలకు వివరించడం జరిగింది. రాష్ట ప్రభుత్వం ఇచ్చే 1 కేజీ సన్న బియ్యనికి ,మ్నోత్తం మేమే సన్న బియ్యం ఇస్తున్నమని , కాంగ్రేసు పార్టి చేస్తున్న అబ్బదపు ప్రచారాలను , ప్రజలు నమ్మోద్దని వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట బిజేపి నాయకులు ఎల్ ప్రభాకర్ రేడ్డి, మండల పార్టి అధ్యక్షులు లిలావతి, బయ్యన్న, మున్సిపల్ పార్టి అద్యక్షులు దయాకర్ రెడ్డి, జిల్లా బిజేపి కౌన్సిల్ మేంబర్ వాసుదేవ్ కన్న, మాజి మార్కెట్ చేర్మేన్ పరమేశ్వర్ రెడ్డి, మాజి ఎంపిపి నర్సింలు, రైతు మేర్చ నాయకులు క్రిష్ణరెడ్డి, గాజులగుడేం నర్సింలు, మాజి అధ్యక్షులు సురేష్, మున్సిపల్ నాయకులు దండు రాంమ్మేహన్, గాజుల సురేష్ , మిరియాల విశ్వనాథ్, మాశేట్టి పాండు, శ్రీకాంత్ రెడ్డి, మహేందర్ రెడ్డి, బిసోళ్ళ వేంకటేష్ ,మండల మరియు మున్సిపల్ నాయకులు , కార్యకర్తలు పాల్గోని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## ఎన్ఐఎన్ కాలనీలో వైభవంగా "శ్రీ సీతారాముల కళ్యాణం"

### అన్నదానం నిర్వహించిన మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి- ఉషారాణి దంపతులు.

వాయిస్ టుడే న్యూస్, మార్చి 06 మేడిపల్లి : బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లోని ఎన్ఐఎన్ కాలనీలో గల శ్రీ వెంకటేశ్వర శివాంజనేయ స్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీరామ నవమి సందర్భంగా శ్రీ సీతా రామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం ఘనంగా కన్నుల పండగగా జరిగింది.వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య జైశ్రీరామ్ నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది.ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి- ఉషారాణి దంపతులు అన్న ప్రసాదా వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,మాజీ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్,బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల నర్సింహారెడ్డి, మాజీ కార్పొరేటర్ బొమ్మక్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,కాలనీవాసులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.







# సాధారణ గృహంలో.... సిఎం!

# సన్న బియ్యంతో భోజనం !!



( భద్రాచలం, ఏప్రిల్ 06 ): బూర్గంపాడు మండలంలోని సారపాక పంచాయతీ పరిదిలోని ముత్యాలంపేట గ్రామంలో సన్న బియ్యం లబ్ధిదారులైన బోరం శ్రీనివాస్ - రాధా గృహాన్ని ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సందర్శించారు. ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ, సహకార, చేనేతల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ, గృహ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, బూర్గంపాడు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీమతి శాంతి కుమారి తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రిని, మంత్రులను బోరం శ్రీనివాస్ కుటుంబ సభ్యులు హారతితో స్వాగతం పలికారు.

అనంతరం ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేశారు. భోజన సమయంలో కుటుంబంతో ఆత్మీయంగా మమేకమై వారి కుటుంబ పరిస్థితులు, జీవన విధానాన్ని అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా బోరం శ్రీనివాస్ కుటుంబ సభ్యులు సన్న బియ్యం పథకం మా కుటుంబానికి ఎంతో.మేలు చేస్తుందని తెలిపారు. సన్న బియ్యం అన్నంతో కడుపునిండా అన్నం తింటున్నామని, ఎంతో మంది నిరుపేదలకు ఈ పథకం ఉపయోగ పడుతుందని తెలిపారు. మానవతా దృక్పథంతో నడిపిస్తున్న గొప్ప పథకం" అని ముఖ్యమంత్రికి మరియు రాష్ట్ర ప్రభుత్వానికి వారు హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలిపారు.




## వైభవంగా శోభయాత్ర

### భక్తిశ్రద్ధలతో శ్రీరాముని శోభాయాత్ర

### ప్రారంభించిన నియోజకవర్గ పలువురు ఎమ్మెల్యేలు




నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి ఏప్రిల్ 6 : నిర్మల్ జిల్లా భైంసా పట్టణ కేంద్రంలో శ్రీరాముని శోభయాత్రని అంగరంగ వైభవంగా స్థానిక ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ జిల్లా ఎస్పీ డాక్టర్ షర్మిల ఎంపీ నాగేష్ హిందు వాహిని సభ్యులు బజరంగ్దళ్ సభ్యులు పలువురు ప్రారంభించడం జరిగింది. శోభయాత్ర పలు వీధుల గుండా ప్రయాణిస్తూ శాంతియుత వాతావరణం లో జరిగింది అని ఎస్పీ తెలిపారు శోభయాత్రలో భక్తులు నృత్యాలు చేస్తూ శోభ యాత్రను కొనసాగించారు. హిందూ ధర్మ పరిరక్షణకై ప్రతిక్షణం పాటుపడతామని ఎమ్మెల్యే అన్నారు నియోజకవర్గంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా 300 మంది పోలీస్ సిబ్బందితో సహా నిర్వహిస్తున్నట్టు పలుచోట్ల సీసీ కెమెరాల ద్వారా ఎప్పటికప్పుడు నిఘా పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. ధర్మస్థాపన స్థాపనకై మోదీ ప్రభుత్వం ఎల్లప్పుడు కృషి చేస్తున్నట్లు హిందువులందరూ ఏకమై శ్రీరామ రాజ్యాన్ని నిర్మించాలని అన్నారు

### రామ రాజ్య స్థాపనతలో నిరంతరం కృషి-ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి

నిర్మల్ జిల్లా నియోజకవర్గ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కృషి చేస్తుంది. ధర్మం కోసం ఎల్లప్పుడూ నిలిచి ఏకైక పార్టీ బిజెపిని కొనియాడారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎమ్మెల్యే . పార్టీ కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.



## శ్రీరామ సినిమాస్ ఆధ్వర్యంలో అన్నదానం

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా ఏప్రిల్-06వాయిస్ టుడే: సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని సీతారాముల కళ్యాణ మహోత్సవం సందర్భంగా పెరిగిద్ద హనుమాన్ దేవాలయంలో శ్రీరామ సినిమాస్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సంవత్సరం సైతం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఆటంకాలు కలగకుండా దగ్గరుండి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం భక్తులు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కడారి అశోక్ రావు, మిట్టపల్లి ప్రవీణ్, కోడూరి సతీష్, మహిళలు యువతీ యువకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

## ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా ఏప్రిల్-06వాయిస్ టుడే : భారతీయ జనతా పార్టీ నలభై ఐదవ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బిజెపి జెండా పండుగను సుల్తానాబాద్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు ఆధ్వర్యంలో శాస్త్రినగర్ బూత్ అధ్యక్షులు భూసారపు సంపత్ అధ్యక్షతన నలభై ఐదవ భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి హాజరై భారతమాత చిత్ర పటానికి పూలమాల వేసి, కొబ్బరికాయ కొట్టి బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో జిల్లా అధ్యక్షులు ఘనంగా బిజెపి జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవ రెడ్డి మాట్లాడుతూ పంతొమ్మిది వందల ఎనభై లో బిజెపి పార్టీ ఆవిర్భవించి గతంలో రెండు పార్లమెంట్ స్థానాలు ఉన్న బిజెపి పార్టీ అంచెలంచెలుగా నరేంద్రమోడీ న్యాయకత్వంలో మూడు సార్లు కేంద్రంలో బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి అతిపెద్ద పార్టీగా అవతరించిందని అన్నారు. అలాగే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డ్ మెంబర్ నుంచి మొదలుకొని అన్ని స్థానాలను బిజెపి పార్టీ కైవసం చేసుకుంటుందని, తెలంగాణ యువత ఉత్సాహంగా బిజెపి వైపు చూస్తున్నారని అన్నారు బిజెపి కార్యకర్తలకు అండగా ఉంటుందని, అయోధ్య అక్షింతలను అవమాన పరిచిన కాంగ్రెస్ రేవంత్ ప్రభుత్వం భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకుంటుందని, కొనియాడారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు, జిల్లా కార్యదర్శి సౌదరి మహేందర్ యాదవ్, బిజెపి నాయకులు కొమ్ము తిరుపతి యాదవ్, మిట్టపల్లి ప్రవీణ్, లంక శంకర్, కోట నాగేశ్వర్, ఎస్, ఎన్ సి వనజ, భాగ్యలక్ష్మి, నాగుల మల్యాల తిరుపతి, ఉషణ అన్వేష్, కామని రాజేంద్రప్రసాద్, బుర్ర సతీష్, గుంటి కుమార్, చిట్టవేని సదయ్య, గజభింకర్ పవన్, పల్లె తిరుపతి, కందునూరి కుమార్, ఎనగందుల సతీష్, గుడ్ల వెంకటేష్, వల్స సాయి కిరణ్, ఏళ్లంకీ రాజు, కాట్నపల్లి కిరణ్, దాసరి చందు, దాసరి నరేష్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పర్ణశాలలో.. కల్యాణశోభ



దుమ్ముగూడెం: శ్రీరామ నవమి తిరుకల్యాణ మహోత్సవాల్లో భాగంగా పర్ణశాల రామాలయంలో శ్రీసీతారామ కల్యాణం ఆదివారం అంగరంగ వైభవంగా సాగింది. ఆలయ సంప్రదాయం ప్రకారం దేవస్థానం తరపున ఏఈవో భవానీ రామకృష్ణ దంపతులు, ఆలయ బాధ్యులు అనిల్‌కుమార్ దంపతులు, తహసీల్దార్ అశోక్‌కుమార్ దంపతులు నూతన పట్టు వస్త్రాలను సమర్పించారు. అర్చకులు శ్రీసీతారాముల ఉత్సవమూర్తులను నూతన పట్టు వస్త్రాలతో ముస్తాబు చేశారు. ప్రధానాలయంలో సుప్రభాత సేవ, తిరువారాధన, నివేదన, మూలవరులకు అభిషేకం, ఏకాంత తిరుకల్యాణం నిర్వహించారు. అనంతరం బాజాభజంత్రీలు, మంగళవాయిద్యాల సందడితో ఉత్సవమూర్తులను రామాలయం నుంచి కల్యాణ మండపం వరకు అధికారులు, భక్తులు ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఉదయం 10.30 నుంచి 12.30 గంటల వరకు అంగరంగ వైభవంగా అత్యంత భక్తిశ్రద్ధలతో వేదమంత్రాల నడుమ శాస్త్రోక్తంగా స్వామివారి కల్యాణం సాగింది. తెలంగాణ, ఏపీ, ఛత్తీస్‌గఢ్, ఒడిశా తదితర ప్రాంతాల నుంచీ భక్తులు విశేషంగా తరలివచ్చి కల్యాణాన్ని తిలకించారు. అనంతరం ఉత్సవమూర్తులకు పల్లకిలో తిరువీధిసేవ నిర్వహించారు. దాతలు భక్తులకు అన్నదానం, తాగునీరు ప్యాకెట్లు అందజేశారు. స్వామివారి కల్యాణ ముత్యాల తలంబ్రాల కోసం భక్తులు ఒక్కసారిగా ముందుకు రావడంతో అదుపు చేయడం పోలీసులకు కష్టతరంగా మారింది. వేడుకలో ఐటీడీఏ డీడీ మణెమ్మ, తహసీల్దార్ అశోక్‌కుమార్, సీఐ అశోక్, ఎస్సై వెంకటప్పయ్య, ఎంపీడీవో రామకృష్ణ, ఆలయ బాధ్యులు అనిల్‌కుమార్, ఏఈలు పాల్గొన్నారు.

